# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

బుధవారం 23, ఆగస్టు 202 16 పేజీలు


## కరీంనగర్ టౌన్‌లో పదివేల మొక్కలు నాటాలి



16లో...


### కన్నాల క్రషర్‌లలో భారీగా

# అక్రమ నిల్వలు

**అనుమతులు లేకున్నా యథేచ్ఛగా నిర్వహణ**

**చోద్యం చూస్తున్న అధికారులు**

**పాలకుర్తి, ప్రభాతవార్త:** మండలంలోని కన్నాల (బోడగుట్ట) క్వారీలకు అనుబంధంగా ఉన్న క్రషర్‌లలో బండరాయి నిల్వలు భారీగా ఉన్నాయి. కన్నాల బోడ గుట్టలో మొత్తం ll క్వారీలు ఉండగా, పర్యావరణ అనుమతులు లేని కారణంగా గత నాలుగు నెలల క్రితం పది క్వారీల లీజ్ అనుమతులను రద్దు చేశారు. కేవలం ఒకే ఒక్క క్వారీకి అనుమతి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలకు అనుగుణంగా క్వారీల నిర్వహణ లేదని, పది క్వారీల లీజ్ అనుమతులను రద్దు చేయడం జరిగింది. అయినప్పటికీ బోడగుట్ట క్వారీల్లో రాత్రి పూట అక్రమంగా బండ వెలికి తీత పనులు యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు.



2లో..



2లో..

### అద్భుత పర్యాటక కేంద్రంగా నిలువనున్న

## కరీంనగర్ రివర్ ఫ్రంట్

**రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాను అభివృద్ధితోపాటు అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్ది ప్రజలకు వినోదాన్ని పంచేలా చేపడుతున్న మానేరు రివర్ ఫ్రంట్ అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా చరిత్రలో నిలువనుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మానేరు రివర్ ఫ్రంట్ వద్ద చేపట్టు నిర్మాణం పనులపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా ఐఎన్ఏ స్టూడియో ప్రతినిధులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 24 టీఎంసీల మానేరు జలశయాన్ని అద్భుతపర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్ది ప్రపంచస్థాయి పర్యాటకులను ఆకర్షించేలా తీగల వంతెన, మానేరు రివర్ ఫ్రంట్ పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

### ప్రాథమిక స్థాయిలో పటిష్టమైన విద్యా ప్రమాణాలు పాటించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**గోదావరిఖని/ యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో పటిష్టమైన విద్యా ప్రమాణాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ వీర్లపల్లిలో పర్యటించిన జిల్లా కలెక్టర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్ వారి విద్యా ప్రమాణాలపై పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు.

2లో...



2లో...

### ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించడంలో

## అధికారుల పాత్ర కీలకం

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించడంలో బూత్ లెవల్ అధికారుల పాత్ర కీలకం అని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.

# కన్నాల క్రషర్‌లలో భారీగా అక్రమ నిల్వలు

మొదటి పేజీ తురువాయి..

బండ రాయిని స్థానిక క్రషర్‌లకు తరలించి, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇంత స్థాయిలో అక్రమ మైనింగ్ జరుగుతున్న సంబంధిత అధికారులు ఆ వైపు కన్నెతి చూడకపోవడంతోపాటు మామూలుగా తీసుకుంటున్నారు. ఈ విషయంలో అధికారుల తీరుపై స్థానికంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అయితే ముత్తారం మండలానికి చెందిన జగన్మోహన్ రావు అనే వ్యక్తి ఇటీవల కన్నాల బోడగుట్ట క్వారీల్లో పర్యావరణ అనుమతులు లేవని ఇష్టారాజ్యం మైనింగ్ జరుగుతుందని హైకోర్టులో కేసు వేయడం జరిగింది. దీంతో కాలుష్య నియంత్రణ మండలి పనులను నిలుపుదల చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. మైనింగ్, పోలీస్ అధికారులు బ్లాస్టింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలంటూ ఆదేశాలు ఇచ్చింది. దీంతో గత నాలుగు రోజులుగా క్వారీల్లో బ్లాస్టింగ్ నిలిపివేశారు. కానీ గడిచిన నాలుగు నెలల కాలంలో క్వారీల నుంచి వెలికి తీసిన బండ రాళ్ల నిలువలను పట్టించుకోవడం లేదు. క్వారీల్లో బ్లాస్టింగ్ నిలిచిపోయినప్పటికీ ఒక్కో క్రషర్ వద్ద టన్నుల కొద్ది బండ రాయి నిల్వలు పేరుకుపోయాయి. దాదాపు 4లక్షల టన్నులకు పైగా బండ రాళ్లను ఇటీవల కాలంలో వెలికి తీసినట్లు కొంత మంది క్వారీ, క్రషర్ యాజమానులు చెప్పడం కొసమెరుపు. ఇప్పటికైనా



సంబంధిత అధికారులు ఈ విషయంలో కలుగ జేసుకోవాలనేటువంటి వాధనలు వినిపిస్తున్నాయి. జగన్మోహన్ రావు ఇటీవల రాష్ట్ర డిజిపిని కూడా కలిసి ఈ విషయంపై మరోసారి ఫిర్యాదు చేశారు. క్రషర్‌ల వద్ద నిల్వ ఉన్న లక్షల టన్నుల బండ రాయి విషయంలో అధికారులు స్పందించాలని, ప్రభుత్వ ఆదాయానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలనేటువంటి అభిప్రాయాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు.

# సంపద వనాలను అభివద్ధి చేయాలి

**- సీయంవో ఓస్‌డీ ప్రియాంక వర్గీస్**

**తిమ్మాపూర్,ప్రభాతవార్త :** ప్రభుత్వం హారీతహారంలో భాగంగా చేపడుతున్న సంపద వనాలను అభివద్ధి చేయాలని సీఎం కార్యాలయ ఓఎస్‌డీ ప్రియాంక వర్గీస్ సూచించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ సంపద వనాలకు శ్రీకారంచుట్టినట్లు వెల్లడించారు. తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్‌లో ఏర్పాటు చేసిన సంపద వనాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సంపద వనాలలో నాటిన పండ్ల మొక్కలను పరిశీలించారు. సర్పంచ్ జక్కని శ్రీవాణీతోపాటు పంచాయతీ కార్యదర్శి మండల టీంను అబినందించారు. మొక్కలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. హర్టికల్చర్ అధికారులు ప్రతి వారం సందర్శించాలని, తెగుళ్ళ నివారణకు మొక్కలపెరుగుదలకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కలెక్టర్ గోపీ, అదనపు కలెక్టర్ ఫ్రఫుల్ దేశాయి, సర్పంచ్ జక్కని శ్రీవాణి, డీఆర్‌డీఓ లతా ఎంపీఓ కిరణ్ కుమార్, పంచాయతీకార్యదర్శి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.



# అద్భుత పర్యాటక కేంద్రంగా నిలువనున్న కరీంనగర్ రివర్ ఫ్రంట్





మొదటి పేజీ తురువాయి..

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 24 టీఎంసీల మానేరు జలశయాన్ని అద్భుతపర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్ది ప్రపంచస్థాయి పర్యాటకులను ఆకర్షించేలా తీగల వంతెన, మానేరు రివర్ ఫ్రంట్ పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా ఉజ్వలా పార్కు నుండి తీగల వంతెన వరకు అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. లోయర్ ప్రామినెడ్, అప్పర్ ప్రామినెడ్ పనులు, ఆ తరువాత సివిల్ పనులను చేపట్టాలని సూచించారు. పర్యాటకులను ఆకర్షించేలా పెడాస్టర్ బ్రిడ్జి, ఈకో మొబిలి కారిడార్, తెలంగాణ సంస్కృతి, పోరాటయోదులను గురించి వివరించేలా, బతుకమ్మ గార్డెన్‌ల ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, మేయర్ వై.సునీల్‌రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, టూరిజం ఎస్ఈ సరిత, జిల్లా టూరిజం అధికారి వెంకటేశ్వర్లు, ఎలక్ట్రిసిటీ ఎస్సీ గంగాధర్, కరీంనగర్ ఆర్డిఓ కె.మహేశ్వర్, ఐఎన్‌ఏ స్టూడియో ప్రతినిధులు హర్ష గోయల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నానో యూరియాతో ఖర్చు భారం తగ్గించుకోవచ్చు

**మహముత్తారం, ఆగష్టు 22, ప్రభాతవార్త**

మండల రైతులు వరి, పత్తి, మిరప, ఇతర పంటలలోనైనా 'నానో యూరియాను' వాడి యూరియ బస్తాలను 50%వరకు తగ్గించుకోవచ్చని మహముత్తారం మండల వ్యవసాయాధికారి కల్వల సతీష్ తెలిపారు. సాంప్రదాయ బస్లాఉ యూరియా గాలి, నీరు, నేల వలన కొంత కరుగకుండా నేలలో ఉండవచ్చని కానీ నానో యూరియా నీటిలో కలిపి వాడటం వలన 80%వరకు మొక్క గ్రహించుకుంటుందన్నారు. 2ఎంఎల్-4ఎంఎల్‌ల నానో యూరియా ఒక లీటరు నీటిలో కలిపి వాడవచ్చన్నారు. పంట పిలకదశల్లో, పూత దశలో రెండు సార్లు పిచికారి చేసి పైపాటుగా వేసే యూరియా అమ్మోనియాను తగ్గించవచ్చన్నారు. ఉపయోగించే ముందు బాటిల్‌ను బాగా కుదిసిన తరువాత వాడాలని, 'ప్లాట్‌ఫ్యాన్' 'కట్‌నాజల్'లను ఉపయోగించాలన్నారు. మంచులేని సమయంలో ఉదయం లేదా సాయంత్రంలో వాడాలన్నారు. పిచికారి తరువాత వర్షం లేకుంటే మంచి ఫలితం ఉంటుందన్నారు. దీనిని మొక్క పెరుగుదలకు ఉపయోగించే మందులు, నీటిలో కరిగే ఎరువులతో కలిసి



వాడవచ్చున్నారు. పిచికారి చేసేటప్పుడు ఫేస్ మాస్క్, గ్లౌస్‌లు వేసుకొని పిచికారి చేయాలి, పిల్లలు, పెంపుడు జంతువులకు దూరంగా ఉంచి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నానో యూరియా వాడి పైపాటు యూరియా పై ఖర్చు తగ్గించుకోవచ్చని మండల వ్యవసాయాధికారి సతీష్ కోరారు.

# ప్రాథమిక స్థాయిలో పటిష్టమైన విద్యా ప్రమాణాలు పాటించాలి



మొదటి పేజీ తురువాయి..

విద్యార్థులతో సరాదాగా ముచ్చటించిన కలెక్టర్ వారి ఆశయాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు ప్రతీ రోజూ వచ్చి ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ, క్రమశిక్షణతో చదువకుంటే జీవితంలోఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, నిర్దేశించుకున్న ఆశయాలను సాధించవచ్చని తెలిపారు. అనంతరం పాఠశాలను పరిశీలించిన కలెక్టర్ ఎన్టీపీసీ సిఎస్ఆర్ కింద మంజూరైన ప్రహారీ గోడ, కిటీకీల ఏర్పాటు తదితర పనులు వెంటనే చేపట్టి, త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రాథమిక పాఠశాల మరమ్మత్తులు పూర్తి చేసి రంగులు వేసిన తర్వాత పాఠశాలలో ఖాళీగా ఉన్న రూంలోకి అంగన్‌వాడీ కేంద్రాన్ని తరలించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తహాశీల్దార్ కుమారస్వామి తదితరులున్నారు.

# ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించడంలో అధికారుల పాత్ర కీలకం

మొదటి పేజీ తురువాయి..





మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయంలో ఓటరు జాబిత రూపకల్పనపై సెక్టోరియల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 547 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని ప్రతి బిఎల్ఓ తమ పరిదిలోని పోలింగ్ స్టేషన్లు క్షేత్ర స్థాయిలో తనఖి చేసి ఎన్నికల నిబందనల మేరకు సరైన వసతులు ఉన్నాయా లేవా అని పరిశీలించాలని అన్నారు. ఓటరు జాబితాలో నమోదు చేయాలని అన్నారు. ప్రత్యేక శిక్షణతో బిఎల్ఓ పూర్తి స్థాయిలో అవగాహన కల్గియిండాలని అన్నారు. సెప్టెంబర్ 19 వరకు తుది గడువు ఉందని ప్రతి ఇంటికి తిరిగితే తుది ఓటరు జాబితా తయారు చేయడం సులభమని అన్నారు. ఈ సమవేశంలో అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఆర్డివో అనంద్ కుమార్, మధుసూదన్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఓటర్లను ప్రత్యక్షంగా పరిశీలించాలి

**మహబూబాబాద్, ఆగస్టు22, ప్రభాతవార్త**

దివ్యాంగుల ఓటర్లను ఎన్నికల అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. మంగళవారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నడవలేని వారికి పోస్టల్ బ్యాలెట్ అందజేసేందుకు సమగ్ర నివేధిక అందించాలన్నారు. ఖాళీగా ఉన్న బిఎల్‌వో స్థానాలలో జూనియర్ పంచాయతీ అధికారులను తీసుకోవాలన్నారు. పెన్షన్ అధికారులు ఎంపిడివోతో కలసి 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క దివ్యాంగ ఓటరును గుర్తించి నమోదు చేయాలన్నారు. ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు కావాల్సిన సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ర్యాంపులు, మరుగుదొడ్లు, త్రాగునీరు, విద్యుత్ లైట్స్ వంటివి తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ డేవిడ్, జెడ్పీసీఈవో రమాదేవి, ఆర్డివోలు అలివేలు, నర్సింహరావు, పశుసంవర్ధకశాఖ అధికారి సుధాకర్, తహశీల్దార్లు, ఎలక్షన్ విభాగం అధికారులు శ్యామ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# షుగర్ ఫ్యాక్టరీని పున:ప్రారంభించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

## -కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని ముత యంపేట షుగర్ ఫ్యాక్టరీ కర్మాగారం మూసివేసి ఎనిమిది సం.లు అవుతుందని దీనికి నిరసనగా రైతులు, ఫ్యాక్టరీ ఉద్యోగులు, కార్మికుల పక్షాన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సి ంగరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావులు ప్రభుత్వం స్పందించి వెంటనే మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని ధర్మారం గ్రామం నుంచి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ వరకు పెద్ద ఎత్తున ఏడవ నిరసన పాదయాత్రను మంగళవారం నిర్వహించారు. ఇట్టి పాదయాత్రలో జువ్వాడి సోదరులు వ్యవసాయ పనులు చేసుకుంటున్న రైతులను, రైతు కూలీలను కలుపుకుని వాళ్ళ సమస్యలను తెలుసుకుంటూ దారిపోడవునా అన్ని వర్గాల ప్రజల యోగక్షేమాలను తెలుసుకుంటూ వాళ్లకు భరోసా ఇస్తూ పాదయాత్ర పూర్తి చేశారు. ఈ మేరకు జువ్వాడి సోదరులు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి అంటే నడుస్తున్న షుగర్ ఫ్యాక్టరీని మూసివేయడమా? అని ఎద్దేవా చేశారు. నడుస్తున్న ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని మూసివేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని మరి ముఖ్యంగా కోరుట్ల ఎమ్మెల్యేకు దక్కుతుందన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే ప్రజలను మభ్య పెట్టడంలో దిట్ట అని తెలిపారు. ఎన్నికల సమయంలో కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని ఖచ్చితంగా తెరిపిస్తానని వాగ్దానం ఇచ్చి రైతులను, కార్మికులను, రైతు కూలీలను నమ్మించి గెలిచిన తర్వాత ఏమి చేశాడు అనేది అందరికి విదితమే తెలిపారు. కోరుట్ల ఎమ్మెల్యేకు కమీషన్ల, కలెక్షన్ల మీద ఉన్న శ్రద్ధ, తనయుడు కల్వకుంట్ల సంజయ్‌కు ఎన్నికల ప్రచారంలో మీద ఉన్న ఆసక్తిలో ఒక్క శాతం కూడా షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ మీద లేదనే విషయం ప్రజలకు స్పష్టంగా అర్థమైందన్నారు. గతంలో ఇక్కడి నుండి ఎంపిగా ప్రాతినిథ్యం వహించిన కల్వకుంట్ల కవిత కూడా షుగర్ ఫ్యాక్టరీని వంద రోజుల్లో తెరిపిస్తానని మాట ఇచ్చి నెరవేర్చక పోవడంతో ఈ ప్రాంత రైతులు తదుపరి ఎంపి ఎన్నికల్లో కవితకు తగిన బుద్ధి చెప్పారానే విషయంను ఎమ్మెల్యే మరువవద్దని రాబోయే ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యే కల్వకుంట్లకు చెరుకు రైతులు రాజకీయ సమాధి చేయడం తథ్యమని తెలిపారు. గత ఎన్నికల సమయంలో ప్రస్తుత నిజామాబాద్ ఎంపి అర్వింద్ ధర్మపురి షుగర్ ఫ్యాక్టరీని కొనుగోలు చేసి నడిపిస్తానని కళ్ళబోళ్ళు మాటలు చెప్పి రైతులను మోసం చేసి గెలిచారాని రైతుల నిరసన సెగ భయంతో బాండ్ పేపర్ అర్వింద్ అధనపు భద్రత లేకుండా వీధుల్లో గాని స్వంత పార్లమెంట్ నియోజకవర్గంలోకూడా తిరగని దుస్థితి తెచ్చుకున్నాడాని తెలిపారు. నాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు అన్ని విధాలుగా న్యాయం జరిగిందని భవిష్యత్‌లో రైతులకు న్యాయం చేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని తెలిపారు. రాహుల్‌గాంధీ వరంగల్ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చిన వెంటనే మూతపడిన షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని తెలిపిన విషయాన్ని , హథ్ సే హథ్ జోడో యాత్రలో భాగంగా కోరుట్ల నియోజకవర్గంకు వచ్చిన కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలలోపు షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని అన్న విషయాలను గుర్తుకు చేశారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే షుగర్ ఫ్యాక్టరీని పునరుద్దరణ తప్పకుండా జరుగుతుందని చాలా మంది నిరుద్యోగ యువతకు ఉపాధి దొరుకుతుందని హామీ ఇచ్చారు. అటు దేశంలో ఇటు రాష్ట్రంలో బిజెపి, బిఆర్ఎస్ అసమర్థత పాలన వలన ఒకవైపు మతన్మోదం, మరోవైపు శాంతిభద్రతలకు భంగంతో అభివృద్ధి లేని సమాజం తయారవుతుందని వీటికి విరుగుడు కాంగ్రెస్ అధికారంలోకి రావడమేనని తెలిపారు. కాంగ్రెస్‌ను అఖండ మెజారిటీతో గెలిపిస్తే వర్తమాన, భవిష్యత్ తరాలకు బంగారు బాట కనబడుతుందని తెలిపారు. అనంతరం యూత్ కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యే, ఎంపి, సిఎంల పాలనకు నిరసన తెలుపుతూ వారి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్య క్రమంలో కోరుట్ల, మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ పట్టణ, మండలాల కాంగ్రెస్ అధ్యక్షుడు, మైనార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, రైతు నాయకులు, కార్మికులు, రైతులు, కూలీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్లాపూర్ తహసీల్దార్‌కు సన్మానం



మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ తహసీల్దార్‌గా ఇటీవల పదవి బాధ్ యతలు స్వీకరించిన ఎల్ వీరాసింగ్‌ను మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో మల్లాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ పెద్దిరెడ్డి లక్ష్మణ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట మార్కెట్ కమిటి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లక్షలు వెచ్చించారు... లక్షణంగా వదిలేశారు..!

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



పై చిత్రంలో కనిపిస్తున్న దృశ్యం మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామంలోని సర్కంపేట వాడలో... లక్షలు వెచ్చించారు... లక్షణంగా వదిలేశారు అనడానికి నిదర్శనంగా నిలుస్తోంది. వివరాళ్ళోకి వెళితే... ఆత్మకూర్ సర్స ంపేట ప్రజలకు 'మిషన్ భగీరథ' పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం గత మూడు సంవత్సరాల క్రితం రూ.9.80లక్షలు వెచ్చించి నిర్మించినా...ప్రజలకు మాత్రం మిషన్ భగీరథ నీరు అందని ద్రాక్షగా మిగిలింది. ఇకనైనా సంబంధితాధికారులు స్పందించి సర్కంపేట ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకొంటున్నారు.


# మంత్రి హరీష్‌రావును కలిసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్యే తనయుడు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మంత్రి హరీష్‌రావును హైదరాబాద్‌లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించబడిన ఎమ్మెల్యే తనయుడు కల్వకుంట్ల సంజయ్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు కలిశారు. ఈమేరకు వారితో రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ బలోపేత దిశగా చేపట్టే చర్యల గురించి చర్చించినట్లు సమాచారం.

# పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కమీషనర్

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



పట్టణంలోని పలు వార్డులలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను మున్సి పల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ మంగళవారం పర్యవేక్షించారు. ఈ మేరకు కమీషనర్ మాట్లాడుతూ ఇంటింటికి వెళ్ళి చెత్త సేకరణ జరపాలని పారిశుద్ధ్య సిబ్బందికి సూచించారు. తడి చెత్త, పొడి చెత్త గురించి ప్రజలకు అవగాహన కల్పించి చెత్తను వేర్వేరుగా మున్సి పల్ వాహనాల్లోకి సేకరించాలని కోరారు. వర్షం పడటం వలన వార్డులలో మురికి కాలువల వెంబడి గడి చెట్లు పెరిగిపోయాయని అట్టి గడ్డి చెట్లను తొలగించాలని సూచించారు. కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కోరారు. దోమల నివారణ కొరకు బ్లీచింగ్ పాగింగ్ చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ సిబ్బంది ముజిబ్, పారిశుద్ధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పందిళ్ళ శివాలయంలో చోరీ

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

మండలంలోని పందిళ్ళ శివాలయంలో సోమవారం పగలు తాళం పగలగొట్టి దొంగలు చోరీకి పాల్పడినట్లు గ్రామస్థులు తెలిపారు. అమ్మవారి మెడలో ఉన్న పచ్చల హారం రెండు జతల పుస్తెలు చోరీకి గురైనట్లు ఆలయ పూజారి సాంబమూర్తి తెలిపారు. ఆలయ పూజారి సాంబమూర్తి మంగళవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ టికెట్‌కు దరఖాస్తు చేసుకున్న మాజీ ఎమ్మెల్యే

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేయాలనుకునే అభ్యర్థుల నుంచి టిపిసిసి దరఖాస్తులు స్వీకరిస్తున్న నేపథ్యంలో మాజీ ఎఐసిసి మెంబర్, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, బిసి మహిళా లీడర్ కొమొరెడ్డి జ్యోతక్క టిపిసిసి కార్యాలయంలో మంగళవారం దరఖాస్తును సమర్పించారు. కాగా సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న జ్యోతక్క హైకోర్టు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూనే గతంలో ఎంపిపిగా, ఎమ్మెల్యేగా, ఏఐసిసి మెంబర్‌గా ఉంటూ కాంగ్రెస్ పార్టీకి సేవలందించారు. ఆమె వెంట రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుప్రీంకోర్టు న్యాయవాది కొమొరెడ్డి కరంచంద్, హైకోర్టు న్యాయవాది కొమొరెడ్డి స్వప్న, కొమొరెడ్డి విజయ్ ఆజాద్, కొమొరెడ్డి రీతుచౌదరిలున్నారు.

# సిఎం కెసిఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును హైదరాబాద్‌లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించబడిన ఎమ్మెల్యే తనయుడు కల్వకుంట్ల సంజయ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కాగా ఎమ్మెల్యే అభ్యర్థిగా కల్వకుంట్ల సంజయ్‌ని ప్రకటించడం పట్ల ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌లు సిఎం కెసిఆర్‌కు ఈ సందర ్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# హోంమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి,వారి ఆశీర్వాదం తీసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట బిఆర్ఎస్ సీనియర్ సిటిజన్స్ నాయకులు అమీన్ భాయ్,మిమ్ జగిత్యాల అధ్యక్షులు యూనిస్ నదిమ్ ఉన్నారు.

# సూరమ్మ ప్రాజెక్ట్ పనులను పూర్తి చేయాలి

కథలాపూర్, ప్రభాతవార్త



కలికోట సూరమ్మ ప్రాజెక్ట్ కుడి, ఎడుమ కాలువ పనులు పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్లా డీసీసీ అధ్యక్షుడు, వేములవాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కలిగోట సూరమ్మ ప్రాజెక్ట్ వద్ద మంగళవారం నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలకులు ఎమ్మెల్యే రమేష్‌బాబుకు ఎలక్షన్ ముందు 2018లో శిలపలకం వేసి మళ్లీ ఎలక్షన్ వచ్చిన పనులను ప్రారంభించకపోవడం సిగ్గు చేటన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రాజెక్టులను పూర్తి చేసి కథలాపూర్, భీమారం, మేడిపల్లి మండలాల రైతుల కళ్లల్లో ఆనందం కలిగిస్తామన్నారు. మూడు మండలాల ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి. అజీం, పీసీసీ కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య, నాయకులు గంగాధర్, లింగాగౌడ్, హరిప్రసాద్, శ్రీహరి, రాజేశం, నరేష్, దేవారెడ్డి, సత్యనారాయణ, రాధకృష్ణ, అనీల్, మధు, సంతోష్, గోవింద్‌నాయక్, తిరుపతిరెడ్డి, తుక్కారాం, కృష్ణమాచారి, వినోద్, ప్రేమ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, మోహ్‌రెడ్డి, ప్రవీణ్, అంజయ్యలు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ కుమారునికి డాక్టరేట్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన ఇంటర్ నేషనల్ కాన్ఫిరెన్స్ ఆన్‌పీస్ ఫోగ్రాంలో గ్లోబల్ ఉమెన్ రైట్స్ ట్రస్ట్ మెంబర్‌గా పనిచేస్తున్న జగిత్యాలకు చెందిన వావిలాల పవన్‌కుమార్‌కు సోషల్ వర్క్ కేటగిరిలో డాక్టరేట్ అందుకున్నారు. వావిలాల పవన్‌కుమార్ తండ్రి జిల్లాలో పోలీస్ డిపార్ట్మెంట్ లోని ఇంటలిజెన్స్ వింగ్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. పవన్‌కుమార్ గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్‌లో ఇంటర్ నేషనల్ మెంబర్‌గా సేవలందిస్తున్నాడు. కాగా గంగాధర్ కుమారుడు డాక్టరేట్ అందుకున్న సందర్బంగా గంగాధర్ సన్నిహితులు తోటి ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

## బిజెపి పార్టీని గెలిపించాలి

**- మాజీ ఎమ్మెల్యే గుజ్జుల**

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని గుంపుల ఇందుర్తి బాయమ్మపల్లి, రూపునారాయణ పేట గ్రామాల కార్యకర్తలతో మంగళవారం ఇందుర్తి ఫంక్షన్ హాల్ లో ముఖాముఖి మాట్లాడిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తప్ప ఎక్కడ అభివృద్ధి జరగలేదని నా తర్వాత వచ్చిన ఎమ్మెల్యేలు ఏం చేశారని ప్రశ్నించారు. ఇసుక, మట్టి అమ్ముకుని గ్రామాల్లో రోడ్లు ధ్వంసం అయిందని విమర్శించారు. అనంతరం గుజ్జుల సమక్షంలో యువకులు బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శనిగరపు రమేష్, ఠాగూర్ రాంసింగ్, పిన్నింటి రాజు, జనార్ధన్ రెడ్డి, పర్షియా, సమ్మయ్య, తాళ్ళపల్లి వెంకటేష్, పుల్లూరి పృథ్వీరాజ్, కుక్కల మహేందర్, పద్మ, కేసిరెడ్డి సునీత, కృష్ణ, మహిపాల్ రెడ్డి, ఐలయ్య, మధునయ్య, బిక్షపతి, శ్రీనివాస్, సమ్మయ్య, చంద్రారెడ్డి, శ్రీహరి, తాళ్ళపల్లి శ్రీనివాస్, మర్రి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యంతర భృతి ప్రకటించాలి

కోనరావుపేట,ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం పీఆర్సీ కమిటీని నియమించి,మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని తెలంగాణ ప్రోగ్రెసీవ్ టీచర్స్ ఫెడరేషన్ మండలాధ్యక్షులు నూగూరి దేవేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం కోనరావుపేట మండలంలోని మరిమడ్ల,వట్టిమల్ల,నిమ్మపల్లి, బావు సాయిపేట, మామిడిపల్లి పాఠశాలలో సమస్యల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ జులై 1 నుంచి పీఆర్సీ కమిటిని ప్రభుత్వం నియమించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయు పోస్టులు,పర్యవేక్షణ అధికారుల పోస్టులు ఖాళీలుగా ఉండడం వల్ల విద్యారంగం తీవ్రంగా నష్టపోతుందన్నారు. ఖాళీలను వెంటనే భర్తీ చేసి, ప్రమోషన్ల షెడ్యూల్డ్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్యావెంజర్లను నియమించాలన్నారు. ఉపాధ్యాయ పోస్టులను టీఆర్టీ ద్వారా భర్తీ చేసి, విద్యారంగ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ పూరెళ్ల రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు సత్తు రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణ, జిల్లా బాధ్యలు అశోక్, రాజేందర్,దేవదాస్,రవీందర్,కుమార్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలపై బిఎల్‌ఓలకు అవగాహన

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓలకు ఎన్నికలపై మంథని ఆర్డీఓ హనుమాన్ నాయక్ మంగళవారం అవగాహన కల్పించారు. ఓటర్ లిస్ట్‌తోపాటు, ఎన్నికలపై ఈ సమావేశం ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో కొత్త ఓటరు లిస్ట్ జాబితా గ్రామ పంచాయతీతోపాటు బిఎల్ఓ వద్ద ఉందని తెలిపారు. ఓటరు లిస్ట్‌పై గ్రామాల ప్రజలకు బిఎల్ఓలు అవగాహన కల్పించాలని, ఎవరికైనా ఓటు హక్కు లేకపోతే మర ఓటు హక్కు నమోదు చేసుకునేలా ఇది చివరి అవకాశమని తెలిపాలని సూచించారు. తహశీల్దార్ బి.రాజేశ్వరీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ భవానీ ప్రసాద్, ఆర్ఐలు రాజిరెడ్డి, శ్రీధర్, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు బోయినపల్లిలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

చందుర్తి, ప్రభాతవార్త.

రాజన్న సిరిసిల్ల జిల్లా సెస్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను బోయినపల్లి మండల కేంద్రంలో బుధవారం ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు స్థానిక రైతు వేదికలో నిర్వహిస్తున్నట్లు చందుర్తి సెస్ ఏఈ మహేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో వేములవాడ టౌన్, వేములవాడ రూరల్, కొనరావుపేట, చందుర్తి, బోయినపల్లి మండలాలకు చెందిన సిరిసిల్ల విద్యుత్ సహకార సంస్థ (సెస్) విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సెస్ మెనేజింగ్ డైరెక్టర్ రామక్రిష్ణ నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ వేదికలో (సిజిఆర్ఎఫ్ 2), నిజామాబాద్ చైర్ పర్సన్ కె. ఈశ్వరయ్య హాజరవుతారని తెలిపారు.

# కోరుట్ల వార్త



## మంత్రి హరీష్‌రావును కలిసి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, సంజయ్‌కుమార్

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నుండి పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా కోరుట్ల నియోజకవర్గ టికెట్టు ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు తనయుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్‌కు కేటాయిస్తూ ప్రకటన చేశారు. ఈ క్రమంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ, ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావును ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుతో పాటూ సంజయ్‌కుమార్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు.

## బీఆర్ఎస్ దొరల పార్టీ

కథలాపూర్, ప్రభాతవార్త



వేములవాడ నియోజకవర్గంలో మళ్లీ వెల్మలకు టికెట్టు ఇవ్వడంతో బీఆర్ఎస్ పార్టీ దొరల పార్టీలయని తేట తెల్లమైపోయిందని వైఎస్సార్ టీపీ కోరుట్ల నియోజకవర్గ నాయకులు చెదులు సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కేవలం దొరలకు మాత్రమే కొమ్ముకాస్తుందని, ఈ నిర్ణయంతో తేలిపోయిందన్నారు. వేములవాడ నియోజకవర్గంలో ఆది నుండి తెలంగాణ ఉద్యమంలో తానై ఎంతో కొంత చందాల రూపంలో డబ్బులు కూడా పార్టీకి ఖర్చుపెట్టి తిరిగిన బాపురెడ్డిని, వేములవాడ నియోజకవర్గంలో వేములవాడ ప్రాంతీయుడైన మనోహర్‌రెడ్డిని కానీ, ఒకవేళ రెడ్డిలకు కాదు అనుకుంటే బీసీకి చెందిన గోలి మోహన్ అర్హత ఉన్న వారికి టికెట్లు కేటాయించకపోవడం సరికాదన్నారు. వేములవాడ నియోజక వర్గంలోని అన్ని మండలాల ప్రజలు, కుల సంఘాలు ఒక నిర్ణయానికి వచ్చి దొరలను ఓడించాలన్నారు.

## తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘ రాష్ట్ర కార్యదర్శిగా జక్కుల



కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ ప్రాంత (అఖిల భారత పద్మశాలీ సంఘం అనుబంధం) పద్మశాలీ సంఘ రాష్ట్ర కార్యదర్శిగా పట్టణానికి చెందిన జక్కుల జగదీశ్వర్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మచ్చ ప్రభాకర్, కనపర్తి మురళిలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన జగదీశ్వర్ మాట్లాడుతూ పద్మశాలీ సంఘ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. నాపై నమ్మకంతో పదవి అప్పగించిన రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు, నియామకానికి సహకరించిన సంఘ జిల్లా అధ్యక్షుడు చిలువేరి రామకృష్ణ, పట్టణాధ్యక్షుడు జక్కుల ప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘ నాయకులు వాసం భూమానందం రుద్ర సుధాకర్, పెంట కిశోర్, సిరిపురం గంగాధర్, గోనె శంకర్, వంగరి గణేష్, రామకృష్ణ, లక్ష్మీపతి, ప్రకాశ్

# సిఎం కెసిఆర్ ఏఎన్ఎంలను పట్టించుకోవాలి

### రాష్ట్ర ఎఎన్ఎంల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధురిమ

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



ప్రజల సుభిక్షం కోసం తల్లి, బిడ్డల ఆరోగ్యంతో పాటు అన్ని రకాల వ్యాధుల నిర్మూలనకు పని చేస్తున్న తెలంగాణ ఆడబిడ్డలమైన కాంట్రాక్టు ఎఎన్ఎంల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపడం బాధాకరమని ఏఐటియుసి అనుబంధ తెలంగాణ ఎఎన్ఎంల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాంఢ్ల మధురిమ అన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలనే డిమాండ్‌తో జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ముందు జగిత్యాల జిల్లాలోని ఎఎన్ఎంలు చేస్తున్న సమ్మె మంగళవారం 7వ రోజుకు చేరింది. గాండ్ల మధురిమ ఆధ్వర్యంలో నడుస్తున్న దీక్ష శిబిరంలో రంగు రంగుల పూలతో పేర్చిన బతుకమ్మను తహశీల్ చౌరస్తాలోని రోడ్డుపై పెట్టి బతుకమ్మ ఆడి ఎఎన్ఎంలు తమ నిరసనను తెలియజేశారు. బతుకమ్మ ఆడుతుంటే ప్రజలు కూడా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మధురిమ, పలువురు ఎఎన్ఎంలు మాట్లాడుతూ ఇతర శాఖల్లో పనిచేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడమే కాకుండా మా శాఖలోని మేల్ కాంట్రాక్టు ఎఎన్ఎంలను కొన్ని నెలల క్రితం రెగ్యులరైజ్ చేసిన ప్రభుత్వం మేము ఏం పాపం చేశామని విమర్శిస్తూ, మేము మహిళలం అయినందుకేనా మాకీ గోసా అంటూ మండిపడ్డారు. బాలింతలు, పుట్టిన బిడ్డ, గర్భిణీలు, వృద్ధులు, అన్ని వర్గాల ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ బిపి, షుగర్, వ్యాక్సిన్ తదితర ఆరోగ్య సేవలు అందిస్తూ ప్రజా గొంతుకగా ఉంటున్న మమ్మల్ని రెగ్యులరైజ్ చేయకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఏ. పద్మ, శిరీష, నీరజ, పి. శిరీష, జమున, స్వరూప, చిలుకమ్మ, సునీత, సౌజన్య, మేరీ, ఎలిజబేత్ రాణి, ఊర్మిల, జ్యోతి, ప్రమీల, షాహిన్, రాజేశ్వరి, గణిత, సరిత, మాలతి, కళ్యాణి, రాజమణి, ప్రశాంతి, మహేశ్వరి, రమా, సుజాత, కోమల, రాజశ్రీ, ఏఐటియుసి నాయకులు ముఖరం, సురేష్, శాంత, ఎన్నం రాధ, ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ప్రగతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితాలో పేరు ప్రకటించి, 3వ సారి జగిత్యాల నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీచేసే అవకాశం కల్పించిన సందర్భంగా కెసిఆర్‌ను ఎమ్మెల్సీ ఎల్. రమణతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్. వెంట మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు అమ్ముతున్న దుకాణాలపై జరిమానా

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



మున్సిపల్ కమిషనర్ ఆదేశానుసారం సానిటరీ ఇన్స్పెక్టర్ బృందం పట్టణంలో తనిఖీలు చేపట్టి ట్రేడ్ లైసెన్స్ పొందని, నిషేధిత ప్లాస్టిక్ వాడుతున్న, అమ్ముతున్న రహదారులపై చెత్త వేస్తున్న వ్యాపారులను జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో వ్యాపారం నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ ట్రేడ్ లైసెన్స్ విధిగా పొందాలని, నిషేధిత ప్లాస్టిక్ వాడవద్దని, రహదారుల వెంబడి చెత్త వేయవద్దని పట్టణ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఇట్టి తనిఖీల శానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి, సిబ్బంది అశోక్, శ్రీకాంత్, చందు, జవాన్లు శంకర్, విష్ణు ఉన్నారు.

## వృద్ధుల కేసులు సత్వరం పరిష్కరిస్తాం

### -ఆర్డీవో నర్సింహమూర్తి

జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త :

వేధింపులకు గురవుతున్న వృద్ధుల కేసులు సత్వరం పరిష్కరిస్తామని జగిత్యాల ఆర్డీవో కె. నర్సింహమూర్తి అన్నారు. మంగళవారం ప్రపంచ సీనియర్ సిటిజన్స్ దినోత్సవం సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో వేడుకలు జగిత్యాల నియోజకవర్గ సీనియర్ సిటిజన్స్‌కు ఒటింగ్ విధానంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 22 మంది విశిష్ట సీనియర్ సిటిజన్స్‌ను ఘనంగా ఆర్డీవో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయం ఏఓ రాజ్ మనోహర్‌రెడ్డి, జగిత్యాల అర్బన్ తహశీల్దార్ వరందన్, సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ప్రకాష్, హన్మంతరెడ్డి, ఎండి యాకూబ్, రాజ్‌గోపాల్‌చారి, కిషన్, నియోజకవర్గ, జిల్లా, డివిజన్, పట్టణ సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## షీటీం, ఎహెచ్‌టియు టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :




జిల్లా ఎస్పీ భాస్కర్ ఆదేశాల మేరకు మంగళవారం ఎస్ఎస్వీ జూనియర్ కళాశాలలో షీటీం ఎహెచ్‌టియు టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మహిళల హక్కులు, రక్షణకు షీటీం ప్రత్యేకంగా పనిచేస్తుందని వివరించారు. తదితర అంశాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. మహిళలు, యువతులు, విద్యార్థినిలు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీటీం నెంబర్ 8712670783కి సంప్రదించాలని అన్నారు. సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్ తదితర వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత ఫోటోలు, వీడియోలను పోస్టు చేసే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీటీమ్ ఎస్సై వెంకటేశ్వర్లు ఎఎస్సై వాలీబాగ్, మహిళా కానిస్టేబుల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్‌తోనే తెలంగాణ మరింత అభివృద్ధి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సిఎం కెసిఆర్‌తోనే తెలంగాణ మరింత అభివృద్ధి సాధిస్తుందని టిబిజికెఎస్ ఆర్జీ 3 ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య అన్నారు. సింగరేణి ఓసిపి 1 సైట్ ఆఫీస్‌లో కార్మికులను మంగళవారం ఆయన కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంథని టికెట్‌ను పుట్ట మధూకర్‌కు, రామగుండం టికెట్‌ను కోరుకంటి చందర్‌కు ఖరారు చేయడం పట్ల సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తరువాత సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో ప్రగతి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తరువాత సిఎం కెసిఆర్ టిబిజికెఎస్ ద్వారా అనేక హక్కులను సింగరేణి కార్మికులకు అమలు పరచారని తెలిపారు. మూడవ సారి కెసిఆర్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించాల్సిన బాధ్యత సింగరేణి కార్మికులపై ఉందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు వేగోళపు మల్లయ్య, అల్లం తిరుపతి, కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, కేశవ రావు, ఐరేని ఉదయ్ కుమార్, సిరికొండ అంజయ్య, మేకల చంద్రమౌళి, బోడకుంట్ల రాజయ్య, గరిమిళ్ల రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మహమ్మద్ కమ్మర్, సంజీవ్, రెడ్డి భాస్కర్ తదితరులున్నారు.



# జగిత్యాల వార్త



## హనుమాన్ దేవాలయానికి నగదు బహుకరణ

ఎండపల్లి, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపెల్లి గ్రామానికి చెందిన దేవి రాజయ్య ప్రసన్న దంపతులు గ్రామంలోని హనుమాన్ దేవాలయానికి మైకుసెట్ కొరకు గాను రూ. 5011/- తాత్కాలిక ఆలయ పాలకమండలికి మంగళవారం నగదును సమర్పించారు. సదరు పరికరం కొనుగోలు కొరకు మరికొన్ని డబ్బులు తాత్కాలిక కమిటీ సభ్యులు కలుపుకొని కొనుగోలు చేస్తామని వారు తెలిపారు. డబ్బుల దాన దాతకు పాలక మండలికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## ధర్మపురి ఎమ్మెల్యే అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్‌ను ప్రకటించడం పట్ల హర్షం

ఎండపల్లి, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ రానున్న ఎన్నికలలో కొప్పుల ఈశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి సైనికుల వలె కష్టపడుతూ తన గెలుపు కొరకు అహర్నిశలు పాటు పడుతామని తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్, ఏలేటి కృష్ణారెడ్డి, మారం జలేందర్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ గూడ రామ్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, చుంచు మల్లేష్, గొల్లపల్లి రాజు, పడిదం వెంకటేష్, గాదం భాస్కర్, గంధం తిరుపతి, సంఘ రమేష్, సుధ గోని శ్రీనివాస్, మ్యాన రాయమల్లు, పడిదం మొగిలి రామగిరి, మల్లేష్, అరెల్లి బాబురాజు, కాటు రవి, రాజేష్, ఆనంద్ రవి, నరేష్, గంగాధర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళాశ్రీ గుండేటి రాజుకు కళా సేవా పురస్కారం ప్రధానం

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



జగిత్యాలకు చెందిన ప్రముఖ కళాకారుడు, కళాశ్రీ అధినేత గుండేటి రాజుకు కళా సేవా పురస్కారం ప్రధానం చేశారు. రాష్ట్ర బాషా సాంస్కృతిక శాఖ, కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త నిర్వహణలో మంగళవారం కరీంనగర్ ఫిలిం భవన్‌లో ప్రపంచ జానపద కళోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ నగర మేయర్ సునీల్ రావు చేతుల మీదుగా గుండేటి రాజు చేస్తున్న కళా, సేవా పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కార్పొరేటర్ ఎడ్ల అశోక్, కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు జి. కృపాధానంతో కళాశాల ప్రముఖులు, కళాకారులు పాల్గొన్నారు.

# భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**- పెద్దపల్లి అదనపు కలెక్టర్ శ్రీ శ్యాంప్రసాద్ లాల్**

ఎలిగేడు,ప్రభాతవార్త : భూ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని పెద్దపల్లి అదన కలెక్టర్ శ్రీ శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. మంగళవారం జూలపల్లి,ఎలిగేడు తహసీల్దార్ కార్యాలన్నీ సందర్శించి గృహలక్ష్మీ పతకం కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. జీవో నెంబర్ 59 ద్వారా దరఖాస్తు చేసుకున్న 105 మంది లబ్దిదారులను ప్రభుత్వ ఆదేశాలను వివరించి రెగ్యులరేషన్ చేయించాలని ఆదేశించారు. గ్రామాల్లో రైతులు ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కార్యాలయానికి వస్తే వారి సమస్యను సానుకూలంగా విని పరిష్కరించాలని సూచించారు. వీరి వెంట



తహసీల్దార్ స్వర్ణ,డిటి సాయి కృష్ణ,ఆర్ఐలు రజిత,శైలజతో పాటు ఆఫీస్ సిబ్బంది ఉన్నారు.

# ముఖ్యమంత్రి కెసిఆర్ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త : కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట గ్రామపరిధి పోచంపల్లి నుండి మల్యాల జగ్గయ్యపల్లె ,పందిళ్ళ,రాజపేట మీదుగా ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం వరకు 1095 కోట్ల నిధుల మంజూరు పై హర్షం వ్యక్తం చేస్తూ మల్యాల గ్రామంలో మంగళవారం సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిల చిత్రపటాలకు ఎంపిపి నూనేటి సంపత్,జెడ్పిటిసి



వంగల తిరుపతిరెడ్డిల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మూడోసారి పెద్దపల్లి బిఆర్ఎస్ అభ్యర్థిగా దాసరి మనోహర్‌రెడ్డిని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపి టపాసులు పేల్చి,స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొడుగు రాజ్‌కుమార్, నాయకులు నిదానపురం దేవయ్య,జక్కె రవీందర్, ఏరా బాటి రవి, సదాశివరెడ్డి,వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలను మంగళవారం ఎలిగేడు మండలం ధూళికట్ట గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాలు వైభవంగా నిర్వహించారు. బోనాలను నెత్తిమీద పెట్టుకుని బైండ్ల పూజారుల డప్పు,చప్పులతో ఎల్లమ్మ దేవాలయానికి వెళ్లి మొక్కుల్ని చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు నర్సయ్యగౌడ్, ఉపాధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్,లతతో పాటు మహిళలు పాల్గొన్నారు.

## స్పందన అనాధాశ్రమంలో అనాధ పిల్లల మధ్య ఘనంగా మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



డాక్టర్ పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మెగా ఫ్యాన్స్ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ పర్లపల్లి రమేష్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లిలో గల స్పందన అనాధ ఆశ్రమంలో అనాధ పిల్లల మధ్య కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బిట్ల చిరంజీవి, రాచపల్లి నాగేష్, అంతడపుల రాకేష్, రాచపల్లి కుమార్, సంపత్, రాచపల్లి ప్రశాంత్, వినోద్, రామ్ చరణ్, రాజేష్ అభిమానులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావును కలిసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ఆరోగ్య,ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావును వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన జడ్పీటీసీ గీకురు రవీందర్

చిగురుమామిడి, ప్రభాతవార్త



హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఒడితెల సతీష్‌కుమార్‌ను మూడవ సారి ప్రకటించిన సందర్భంగా వారి క్యాంపు కార్యాలయంలో మంగళవారం రోజున చిగురుమామిడి జడ్పీటీసీ గీకురు రవీందర్, ఒడితెల సతీష్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ, మూడోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. వీరు మాట్లాడుతూ పార్టీ శ్రేణులందరం కష్టపడి పనిచేసి విజయదుందుబి మోగిస్తామనే ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జిల్లా రైతు సభ్యులు సాంబారి కొమురయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామోజు రజిత, డైరెక్టర్ కొత్త కైలాసం, పెద్దపల్లి రవీందర్, వంతడ్పుల దిలీప్, మారెల్ల కొమురయ్య, గద్దం అనిల్ కుమార్, వెంకటొరెడ్డి, నర్సయ్య, చంద్రయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్, ప్లేట్ల పంపిణీ

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఇంద్రనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, చాకీపీసులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ మేరకు సంఘ అధ్యక్షుడు మంత్రి అంజయ్య, మాజీ అధ్యక్షుడు మహాజన్ నర్సింలు, సొసైటీ కమిటీ సభ్యులు విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ చేశారు. ఇట్టి పంపిణీ దాతగా దొంతుల చంద్రశేఖర్ వ్యవహరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎల్‌ఐసి ముక్క శ్రీనివాస్, దొంతుల లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## బీజేపీ మండలశాఖ కార్యదర్శిగా తిరుపతి

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండల బీజేపీ కార్య దర్శిగా ధర్మారం గ్రామానికి చెందిన ఆసరి తిరుపతిని నియమించినట్లు అధ్యక్షుడు రామచంద్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని, తన పై నమ్మకం పెట్టుకొని బాధ్యతలు అప్పగించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు అభినందనల వెల్లువ

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



టీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ మానకొండూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే టికెట్ సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన రసమయి బాలకిషన్ గారికి టికెట్ ఇవ్వటం పట్ల నియోజక వర్గ నాయకులు,ప్రజలు,ప్రజాప్రతినిధులు కార్యకర్తలు,అభిమానులు వేకువ జామున నుండి భారీ సంఖ్యలో క్యాంపు కార్యాలయంకు చేరుకొని ప్రజానాయకుడు రసమయి బాలకిషన్ గారికి మద్దతు పలుకుతూ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోసారి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై విశ్వాసంతో టికెట్ కేటాయించడం పట్లఆనందం వ్యక్తం చేస్తూ భారీ మెజార్టీతో మళ్లీ అసెంబ్లీకి పంపిస్తామని ధీమా వ్యక్తం చేస్తూ కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,నాయిని వెంకట్ రెడ్డి,మల్లయ్య యాదవ్,పిఏసీస్ చైర్మన్ గుజ్జుల రవీందర్ రెడ్డి,కిన్నెర సారయ్య,తూర్పాటి అంజీ,వార్డు సభ్యులు అలువాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## దాసరి మనోహర్ రెడ్డికి టికెట్ రావడంతో మండలంలో బాణసంచా కాల్చి సంబరాలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలో కొలనూర్ తో పాటు వివిధ గ్రామాలలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి పార్టీ టికెట్ ఇచ్చినందుకు కొలనూర్‌తో పాటు పలు గ్రామాలలో బాణసంచా కాల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. కొలనూర్‌లో ఏఎంసి వైస్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఐరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.... పెద్దపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే దాసరి చేసిన అభివృద్ధి పనులను చూసి ప్రజలు వారి వెంటనే ఉన్నారనే నమ్మకంతో మూడవసారి పార్టీ టికెట్ ఇచ్చిన సిఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే చేసిన పనుల ద్వారా ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించి హ్యాట్రిక్ ఎమ్మెల్యే గా పేరు పొందడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ కావేటి రాజు యాదవ్, ఉప సర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి, బండారి ఐలయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు యువతి బైఠాయింపు

కోనరావుపేట,ప్రభాతవార్త



ప్రేమిస్తున్నానని వెంట పడి, జీవితాంతం తోడు నీడగా ఉంటానని మాయ మాటలు నమ్మబలికి శారీరకంగా లోబరుచుకున్న తర్వాత ముఖం చాటేసి, మరో యువతిని పెళ్లిచేసుకున్న ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు బైఠాయించిన సంఘటన కోనరావుపేట మండలం నిమ్మపల్లిలో చోటు చేసుకుంది. మంగళవారం గ్రామానికి చెందిన లింగంపల్లి కరుణాకర్‌అనే యువకుడి ఇంటి ముందు అదే గ్రామానికి చెందిన మల్యాల అనిత అనే యువతి ఆందోళనకు దిగింది. బాధితురాలు కథనం ప్రకారం.. తన ఇంటి సమీపంలో ఉండే కరుణాకర్ కొన్నేళ్లుగా ప్రేమిస్తున్నానని తన వెంట పడి వేధించాడని అన్నారు. ప్రేమించకపోతే సూసైడ్ చేసుకుంటున్నానని, భయపెట్టడంతో నమ్మిన తనను నట్టేటా ముంచాడని ఆవేధన వ్యక్తం చేసింది. కొద్ది రోజుల క్రితం నిమ్మపల్లి గ్రామానికి చెందిన మరో యువతిని హైదారాబాద్‌లో పెళ్లి చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న అనిత అక్కడి షీ టీంకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీస్‌లు కరుణాకర్‌ను రిమాండ్‌కు తరలించారు. కొద్ది రోజుల క్రితం కరుణాకర్ బెయిల్ పై రావడంతో తిరిగి అనిత నిమ్మపల్లిలో కరుణాకర్ ఇంటి ముందు బైఠాయించి, ఆందోళనకు దిగింది. విషయం తెలుసుకున్న ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి అనిత వద్దకు వచ్చి, ఏమైనా సమస్యలుంటే స్టేషన్‌కు రావాలని, ఇలాంటి ఆందోళనలకు దిగవద్దని నచ్చ జెప్పి, అక్కడి నుంచి అనిత పంపించారు. ఈ విషయం కాస్త గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

# రెడ్డి జాతి అబివృద్ధికి కార్పొరేషన్ ఏర్పాటు చేసుకోవాలి



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రెడ్డి జాతి అభివృద్ధికి కార్పొరేషన్ ఏర్పటు చేసుకోవలని, రెడ్డిలంతా ఐక్యంగా ఉండాలని జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు కూర అంజిరెడ్డి అన్నారు. రాజా బహు దూర్ వెంకటరామిరెడ్డి 154 జయంతి సందర్భంగా పద్మనాయక కళ్యాణమండపంలో బుదవారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి చిత్ర పటానికి జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి, జిల్లా జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ పూల మాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రెడ్డిలంతా ఐక్యంగా ఉండి వెంకటరామిరెడ్డి విగ్రహం ఏర్పాటకు కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు పిలుపు నిచ్చారు. వెంకటరామిరెడ్డి అశయ సాధనకు ప్రతి రెడ్డి కులస్తులు ముందుకు సాగాలని అన్నారు. అన్ని రంగాల లో రెడ్డి సంఘం నాయకులు రాణించాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సిరిసిల్ల రెడ్డి భవనానికి 5 ఏకరాలు స్థలం కేటాయించడం జరిగిందని అన్నారు .పదవ తరగతిలో 10జిపిఎ సాధించిన విద్యార్థులు, ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం జిల్ల ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి, లింగారెడ్డి, మనోహార్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చక్రధర్ రెడ్డి, పాతురి మహేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, మమత రెడ్డి, లక్ష్మారెడ్డి, ప్రమోద రెడ్డి, సుధాకర్ రెడ్డి, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వయస్సు నిమిత్తం లేకుండా పర్మినెంట్ జాబ్ చేయాలి

## -కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



వయస్సు నిమిత్తం లేకుండా 2ఏఎన్ఎంలను జాబ్ పర్మినెంట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్ల అధ్యక్షుడు అది శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో 2ఏఎన్ఎంలను చేస్తున్న రిలే దిక్షకు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు అది శ్రీనివాస్ సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఏఎన్ఎం సేవలు అందిస్తున్న వారికి వయోపరిమితి లేకుండా ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని వారి యొక్క న్యాయమైన డిమాండ్‌లను నేరవేర్చలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారయణ, మహిళ అధ్యక్షురాలు కాముని వనిత,సూర దేవరాజ్,అకునూరి బాల్ రాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు అభినందనలు

## -తెలిపిన కౌన్సిలర్ రేణుక మొగిలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రస్తుత ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కు మరొకసారి ఎన్నికల్లో అవకాశం రావడాన్ని హర్షిస్తూ జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన రాష్ట్ర ఒడ్డెర సంఘం అధ్యక్షులు,7వ వార్డు కౌన్సిలర్ వల్లేపు రేణుక-మొగిలి.

# రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించాలి

## -వాహనాల తనిఖీలో చందుర్తి సీఐ కిరణ్‌కుమార్

కోనరావుపేట,ప్రభాతవార్త



రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చనీ చందుర్తి సీఐ కిరణ్‌కుమార్ సూచించారు. మంగళవారం కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామ శివారులో వాహనాల తనిఖీలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెంబర్ లేని ప్లేట్‌లతో వాహనాలతో ప్రయాణం చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాలకు సంబంధించిన సరైనా పత్రాలను అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు.మైనర్ల వాహనాలకు ఇస్తే, వాటి యాజమానుల పై చట్ట పరమైనా కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కల్గి ఉండాలనీ, ద్వి చక్రవాహనాదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. అదేవిధంగా వాహనాలను నడిపే సమయంలో రోడ్డు భద్రత నియమాలు, పద్దతులను ప్రతి ఒక్కరూ తెలుసుకోవా లన్నారు.అనంతరం వాహనాలను తనిఖీ చేసి, సరైనా పత్రాలను లేని వారికి జరిమానాలు విధించారు. ఆయన వెంట ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, కానిస్టేబుళ్లు ఉన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగహన

పెగడపల్లి - ప్రభాతవార్త :



ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వివి ప్యాట్‌లపై నామాపూర్ గ్రామంలో ఓటర్లకు తహసీల్దార్ యం.డి పారూఖ్ అవగహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ అదేశాల ప్రకారం ఓటర్లకు పని చేసే విధానం, పారదర్శకతపై అవగహన కల్పిస్తున్నామన్నారు. ఓటు వేసిన తరువాత ఓటు వేసిన అభ్యర్థి గుర్తుకు ఓటు నమోదైందా లేదా అన్న విషయం యంత్రాల ద్వారా తెలుసుకోచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, ఎంపిటీసీ చిర్ర రజిత రమణాకర్, ఉప సర్పంచ్ పెద్ది సంతోష్, ఆర్ఐ శ్రీనివాస్, రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రాజన్న సిరిసిల్ల వార్త



# పట్టణ అధ్యక్షుడిని కలిసిన మార్కెట్ కమిటి డైరెక్టర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల మార్కెట్ కమిటి డైరెక్టర్‌గా కటకం శ్రీనివాస్ నియమిచంగా మంగళవారం బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళను మర్యాద పూర్వకంగా కలిసిశారు.అనంతరం పట్టణ అధ్యక్షుడు చక్రపాణి డైరెక్టర్ శ్రీనివాస్‌ని శాలువతో సత్కరించి శుభాకంక్షాలు తెలిపారు.నా నియమకానికి సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్త పల్లి శ్రీనివాస్,సత్తయ్య, కటుకం శ్రీనివాస్, పబ్బ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దూర్ శివార్‌లోని గుట్ట తవ్వకాలను నిలిపి వేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పెద్దూర్ శివార్‌లోని స్పినింగ్ మిల్లు 328,321,331,330 సర్వేలోని గుట్టా తవ్వకాలను నిలిపివేయాలని జిల్లా వడ్డేర సంఘం నాయకుడు సూర దేవరాజు డిమాండ్ చేశారు. గుట్ట త్వవకాలను నిలిపివేయాలని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట వడ్డేర సంఘం నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ గుట్ట తవ్వకాల వలన పెద్దూర్ చెందిన 200 మంది వడ్డెర్లు ఉపాధి కొల్పవడం జరుగుతుందని అన్నారు. అనుతులు లేని తవ్వకాలను నిలిపి వేసి వడ్డర్లకు ఉపాది అవకాశాలు కల్పించాలని అన్నారు. లేని పక్షంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట అమరణ నిరహర దీక్షకు కూర్చుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దూర్ అధ్యక్షుడు శివరాత్రి కనకయ్య, రమేష్, పాపయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

రామగిరి-ప్రభాతవార్త



సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుం దని జీఎం ఆర్జీ3 ఎన్. సుధాకర్ రావు అన్నారు. మంగళవారం స్థా నిక సెంటినరి కాలనీ లోని పబ్లిక్ పార్క్ నందు నూతనంగా 2.52 లక్షల రూపాయల వ్యయం తో నిర్మిస్తున్న ఓపెన్ స్టేజ్ కు భూమి పూజ చేశారు.అదే పార్కులో 8.06 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన మరుగు దొడ్లు కూడా జీఎం ఆర్జీ3 ఎన్.సుధాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి లోనే కాకుండా సంక్షేమం విషయంలో కూడా ముందు ఉంటుందని,కాలని వాసులు,పరిసర ప్రాంతాల ప్రజలు ఈ పార్క్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కాలని వాసులు,పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ పార్కులో కావలసిన సౌకర్యాలు అందించడానికి సంస్థ యాజమాన్యం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు,ఉద్యోగులు,కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న సేవలో చొప్పదండి ఎమ్మెల్యే

**మల్యాల, ప్రభాత వార్త:** సిఎం కేసీఆర్ తనకు రెండోసారి చొప్పదండి ఎమ్మెల్యే స్థానం అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ ప్రకటన జారీ చేయడం పట్ల ఎమ్మెల్యే రవి శంకర్ మంగళవారం ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయాన్ని సందర్శించి శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలను, శేష వస్త్రాన్ని అందించి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే రవి శంకర్ మీడియాతో మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడవసారి కేసీఆర్ అధికారం చేపట్టాలని ఆంజనేయ స్వామి వారిని వేడుకున్నట్లు, తనకు రెండవసారి ఎమ్మెల్యే అభ్యర్థిత్వం ఖరారు కావడం శ్రీ స్వామివారి కృప, సిఎం కేసీఆర్ ఆశీస్సులతో రావడం జరిగిందన్నారు. కొండగట్టు ఆలయ అభివృద్ధికి గత పాలకులు నిర్లక్ష్యం వహించారని, కేసీఆర్ 100 కోట్లు కేటాయించడం కాకుండా 500 కోట్లతో అభివృద్ధి చేపట్టడానికి గాను మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల జడ్పిటిసి రామ్ మోహన్ రావు, మార్కెట్ కమిటి చైర్మన్ నరేందర్ రెడ్డి,



మల్యాల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రామ్ లింగారెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ తో పాటు టిఆర్ఎస్ నాయకులు, పలువురు సర్పంచులు, ధర్మకర్త మండలి సభ్యులు పాల్గొన్నారు.

# మావోయిస్టు అగ్రనేతలు కామ్రేడ్ మల్లా రాజిరెడ్డి, రాంచంద్రారెడ్డిలు మరణించలేదు

**- మావోయిస్టు అధికార ప్రతినిధి మంగ్లీ వెల్లడి**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) అగ్ర నాయకులు కామ్రేడ్ మల్లా రాజిరెడ్డి అలియాస్




సంగ్రామ్, కట్ట రాం చంద్రా రెడ్డిలు దండ కారణ్యంలో అనారోగ్యం వల్ల మరణించినట్లు ఈ నెల 19వ తారీఖున పలు దినప త్రికలలో వచ్చిన అబద్ధపు వార్త కథనాలను దండకారణ్యంలోని ఉత్తర్ సబ్ జోనల్ భ్యూరో, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) అధికార ప్రతినిధి మంగ్లీ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది. మా ఇద్దరు నాయకులు ప్రజా ఉద్యమంలో క్షేమంగా, సురక్షితంగా ఉన్నారని, వాళ్ల క్షేమ సమాచారం కోసం ఆదుర్దాగా ఎదురుచూస్తున్న యావత్తు విప్లవ ప్రజానికానికి, సంస్థలకు వాళ్లిద్దరి కుటుంబ



సభ్యులకు, బంధు మిత్రులకు తెలియజేస్తున్నాం అంటూ మావోయిస్టు అధికార ప్రతినిధి మంగ్లీ తన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలను ఆయోమయంలో ముంచెత్తడానికి, విప్లవ విజయం పట్ల అవిశ్వాసం కలిగించడానికి, మా నాయకుల అనుపాసులు తెలుసుకోవడానికి, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో పోలీస్, ఇంటలిజెన్స్ ఉన్నతాధికారుల కనుసన్నలలో మా పార్టీ నాయకుల ఆరోగ్యాల పట్ల తరుచు మీడియాలో అబద్ధపు ప్రచారం చేస్తున్నారని, మావోయిస్టులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇది మా పార్టీకి వ్యతిరేకంగా పాలక వర్గాలు చేపట్టిన మానిసిక యుద్ధంలో భాగమేనన్నారు. పాలకవర్గాలు చేసే ఈ దుష్ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దని మావోయిస్టు అధికార ప్రతినిది మంగ్లీ తన ప్రకటనలో తెలియజేసారు.

# కార్మిక వర్గ సంక్షేమానికి మోడీ సర్కారు కృషి

**- మహారాష్ట్ర ఎమ్మెల్యే రాణా సింహా జగదీష్ పాటిల్**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** కార్మిక వర్గ సంక్షేమానికి మోడీ సర్కారు కృషి చేస్తుందని మహారాష్ట్ర ఎమ్మెల్యే రాణా సింహా జగదీష్ పాటిల్ అన్నారు. సింగరేణి బాయి బాట, ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భాగంగా మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ ఆధ్వర్యంలో సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3 బేస్ వర్క్‌షాప్, ఏరియా వర్క్‌షాప్ కార్మికులను ఎమ్మెల్యే పాటిల్ మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం ప్రగతి పథంలో పరుగులు పెడుతుందని అన్నారు. కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొనే కేంద్ర ప్రభుత్వం సింగరేణిని ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు పన్నుతుందని బిఆర్ఎస్ నాయకులు అబద్ధాలు చెబుతున్నారని, కేంద్ర ప్రభుత్వానికి సింగరేణిని ప్రైవేటీకరణ చేసే ఆలోచన లేదని అన్నారు. కార్మికులు వీటిని గమనించాలని అన్నారు. అన్ని వర్గాలకు బిజెపి పార్టీతోనే న్యాయం జరుగుతుందని, తెలంగాణలో ఈ సారి బిజెపి జెండా ఎగిరే విధంగా ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు మందల కిషన్ రెడ్డి,



వీరన్న, పిడుగు క్రిష్ణ, సోమారపు లావణ్య అరుణ్ కుమార్, జూపూడి అమరేశ్వర్ రావు, డేవిడ్ రాజు, అందె రాజ్‌కుమార్, సునీల్, సురేష్ పటేల్, తోకల అనురాగ్, నేదురు శ్రీను, బుంగ మహేష్ తదితరులున్నారు.

# జాతీయ నేత్రదాత పక్షోత్సవాలకు జేసిని ఆహ్వానించిన మాజీ సర్పంచ్, జిల్లా అధ్యక్షులు

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల గ్రామ సర్పంచ్ కుమారుడైన మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ భీష్మాచారి, ప్రతినిధులు డాక్టర్ వేణు, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ నిఖిల్ లు కలిసి పెద్దపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ను శాలువాతో సత్కరించి జాతీయ నేత్రదాత పక్షోత్సవాల



ప్రారంభోత్సవానికి ఓదెలకు రావాలని ఆహ్వానించారు. 25 ఆగస్టు నుండి 8 సెప్టెంబర్ 2023 వరకు జరగబోయే జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ప్రారంభ కార్యక్రమానికి ఆహ్వానించగా వారు సమ్మతించారు. ఆకుల మహేందర్ మాట్లాడుతూ... ఓదెలలో సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నేత్ర, శరీర దానాలపై అవగాహన కల్పించడం మూలాన, మరణాంతరం ప్రతి ఒక్కరు నేత్ర అవయవదానాలను ఇప్పటి వరకు 150 వరకు చేసి సమాజంలో ఆదర్శంగా నిలిచారని వివరించారు. ప్రజల చైతన్యం గమనించి మరణించిన ప్రతి వ్యక్తి నేత్రదానం చేయాలని ఓదెల గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో కార్యవర్గం తీర్మానం చేశారని, అట్టి తీర్మాణ కాపిని 25.08.23 న అందజేస్తామని తెలిపారు. అంతా శ్రద్ధగా విన్న జాయింట్ కలెక్టర్ ఓదెల మండలంలోని ప్రజలు ఎంతో మానవత్వంతో నేత్రదానం చేస్తున్న విషయాలు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా గమనిస్తున్నామని అంటూ సర్పంచ్, సదాశయ ఫౌండేషన్ సభ్యులు, ఇంతవరకు నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులను అభినందించారు. అలాగే జాతీయ నేత్రదాన పక్షోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి వస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# కర్ణాటక ఎమ్మెల్సీ బిజి పాటిల్ ప్రత్యేక పూజలు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** శ్రీ నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ లలితా సహస్రనామ పారాయణ 5వ రోజు కలశ ఉద్వాసన సందర్భంగా కర్ణాటక ఎమ్మెల్సీ బిజి పాటిల్,బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణరావుతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణి.ఈ కార్యక్రమంలో జగిత్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్,జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్‌కుమార్,జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు కొక్కు గంగాధర్,బిజెపి నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి,బీర్‌పూర్ మండల ఇంచార్జీ పడాల తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# మైనంపల్లి పై మండిపడ్డ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

**- మంత్రి హరీష్ రావు త్యాగం ముందు... ఆయన శ్రమ ముందు నీ బ్రతుకేంతా**

**- మైనంపల్లి మాటలు తీవ్రంగా ఖండించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** తెలంగాణ ఆర్థిక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు త్యాగం ముందు ఆయన శ్రమ ముందు మైనంపల్లి నీ బ్రతుకెంత...?? నువ్వు మనిషివేనా...?? నీది ఒక బ్రతుకేనా అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. మంత్రి హరీష్ రావు పైన మైనంపల్లి హనుమంతరావు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఎమ్మెల్సీ ఒక ప్రకటనలో ఖండించారు. రౌడీ షీటర్ గా ఉండి నగర బహిష్కరణకు గురైన భూకబ్జాల ఓ మైనంపల్లి... నువ్వా హరీష్ అన్న పై ప్రేలాపనలు పేలేదని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన ముందుండి నడిచారని, సమైఖ్య నేతల మోచేతుల నీళ్ళు తాగిన నీవు అవాకులు చెవాకులు చేసేటోనివా నిన్ను ఆదరించి అక్కున చేర్చుకుంటే ఇప్పటికి ఓ రౌడీలా నీ వ్యవహారమేంటి ఆ మాటలెంటీ అని ప్రశ్నించారు. సూర్యుని పై ఉమ్మేయగలవా.... సూర్యునికి మసిపూయగలవా జాగ్రత్త కొడకా మైనంపల్లి బూడిదై పోతావు అంటూ తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల ఎంపిపి రేణుక తిరుపతి రెడ్డి, వీణవంక మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, ధర్మారం సింగిల్ విండో చైర్మన్ కట్టంగూరు శ్రీకాంత్ రెడ్డి, రెడ్డిపల్లి సర్పంచ్ నర్సయ్య, సింగిల్ విండో డైరెక్టర్ కామిడి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు శివారెడ్డి పాల్గొన్నారు.

# రుక్మాపూర్ గ్రామ పంచాయితి ఆకస్మిక తనిఖీ

**చొప్పదండి ప్రభాతవార్త:** మొబైల్ ఆఫ్ ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా రుక్మాపూర్‌గ్రామ పంచాయితిని విసిట్ చేశారు. గ్రామ పంచాయితి పరిధిలో 100% పన్నులు వసూలుకు కృషి చేయాలని షెడ్‌ను రోజు వాడాలని, రెగ్యులర్ శానిటేషన్ చేయాలని, వెర్మి కంపోస్టు తయారు చేయాలని జిల్లా పంచాయితి అధికారి వీరబుచ్చయ్య సూచించారు. ఈ మేరకు మంగళవారం ఆయన చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామ పంచాయితి కార్యాలయాన్ని తనికి చేశారు. నర్సిరీ కంపోస్టు షెడ్డు స్మశాన వాటికను పరిశిలించి మాట్లాడారు. రికార్డులు నమోదులో నిర్లక్ష్యంగా ఉండవద్దని అన్నారు. వానకాలంలో ఎక్కడ కూడా నీటి నిలువలు ఉండకుండా చర్యలు తీసుకోవలన్నారు. పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఆయన వెంట రుక్మాపూర్ గ్రామ సర్పంచ్ చిలుక లింగయ్య, మండల పంచాయితి అధికారి రాజగోపాల్ రెడ్డి, గ్రామ కార్యదర్శి ఎండి మెహతాబ్ ఉన్నారు.



# కారు .. కమలం ఒక్కటే

- కోర్టును, ప్రజలను మభ్యపెడుతున్న బండి సంజయ్, గంగుల కమలాకర్
- ఆల్ ఇండియా ఫార్వడ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** మంగళవారం ఆల్ ఇండియా ఫార్వడ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గంగుల అఫడవిట్ కేసులో బండి సంజయ్ వ్యవహరిస్తున్న తీరేంటని, అఫిడవిట్‌లో ఆస్తులు చూపించలేదని, ఎన్నికల పరిమితికి మించి ఖర్చు చేశాడని 2018 ఎన్నికల తరువాత కోర్టును ఆశ్రయించి ఇప్పుడు వెనకడుగు ఎందుకు వేస్తున్నాడని, ఈనెల 12 నుండి 17 వరకు క్రాస్ ఎగ్జామినేషన్ కోసం కోర్టు అపాయింట్ చేసిన కమిషన్ ముందు ఎందుకు హాజరు కాలేదని, అంతకు ముందు రెండు సార్లు కోర్టుకు హాజరు కాకపోవడం వెనక అంతర్యం ఏంటీ ప్రశ్నించారు. సెప్టెంబర్ 4 వాయిదా రోజు కోర్టుకు హాజరై ఆ రోజు ఆయన వేసిన పిటిషన్ నిజమేనని వాంగ్మూలం ఇవ్వకపోతే బండి సంజయ్, గంగుల కమలాకర్ ఒక్కటేనని రుజువైపోతుంది అని అన్నారు. కరీంనగర్‌లో కారు, కమలం గుర్తుల పార్టీలు కలిసే పనిచేస్తున్నాయని, సంజయ్ కావాలనే 17 వరకు ఢిల్లీలో ఉండి, 18న రాష్ట్రానికి వచ్చినట్టుగా భావిస్తున్నామని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఎన్నికల్లో నిలుస్తూ అంతర్గతంగా వీరిద్దరూ కుదుర్చుకున్న ఒప్పందంతోనే అటు కోర్టును, ఇట్టు ప్రజలు మభ్య




పెడుతున్నట్లు ఉందన్నారు. ఇలాంటి వారికి ప్రజా కోర్టులో శిక్ష పడడం ఖాయమని, అలాగే న్యాయ వ్యవస్థను కూడా అభ్యర్థిస్తున్నానని అన్నారు. బండి సంజయ్ కోర్టులను ఆశ్రయించి, ఆ తరువాత ఆయన వాంగ్మూలం ఇవ్వడంలో లోటుపాట్లు చేసిన ఘటనలపై సమగ్ర విచారణ చేయాలన్నారు. దేశంలో అత్యున్నతమైనదే జ్యుడిషరీ వ్యవస్థ, ఆ వ్యవస్థనే తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్న వారు చట్ట సభలకు ఎంపిక కావడం సరికాదన్నారు. కాబట్టి మేధావులు వీరిద్దరి హిడెన్ ఏజెండాను గమనించి తగిన గుణ పాఠం చెప్పాలన్నారు. ఈ మీడియా సమావేశంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ పార్టీ నాయకులు ముత్యాల విజయ్‌కుమార్, పెద్దెల్లి శేఖర్, శంకర్ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు నమోదు చేయించుకోవాలి

- వృద్ధులు యువతకు ఆదర్శం కావాలి - ఓటు హక్కుపై యువతకు అవగాహన కల్పించాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో మీ ఇంట్లో,మీ మీ పరిసర ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన యువతియువకులు ఉన్నట్లు అయితే వారితో ఓటు నమోదు చేయించి ఓటరు అవేర్నెస్ కలిగించడానికి నేటి వృద్దులే ఆదర్శం కావాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష పిలుపునిచ్చారు.అంతర్జాతీయ వృద్దుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సమావేశ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా అంతర్జాతీయ వయోవృద్దుల దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్స్‌కి జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.ఆ కాలంలో మీరు తీసుకున్న ఆహారం శారీరక శ్రమ ఇంత చక్కటి ఆరోగ్యానికి మూల కారణాలని అన్నారు.ఉమ్మడి కుటుంబంలో నివసించేటప్పుడు మన అమ్మమ్మలు,తాతయ్యలు పెద్దవారు మన ప్రవర్తన శైలిపై వారు చెప్పే మాటలు మన జీవితానికి బాటలు వేసేలా ఉండేవని చెప్పారు.ఈరోజు నేను జిల్లా కలెక్టర్‌గా ప్రజలకు సేవ చేయడానికి మీ ముందు ఉన్నానంటే మా అమ్మనాన్న ప్రోత్సాహం వారు చెప్పిన నడవడిక నన్ను ముందు వరుసలో ఉంచాయని చెప్పారు.ఇప్పుడున్న జనరేషన్లో పెద్దవాళ్లతో మనం లేకపోవడం నైతిక విలువలు ఎక్కడో మిస్ అవుతున్నామని గమనించదగ్గ విషయం అని అన్నారు.చిన్న చిన్న కారణాలతో పిల్లలు యువత సున్నిత మనస్తత్వంతో తల్లిదండ్రులతో గొడవపడి చనిపోతున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని చెప్పారు.ఇప్పుడు మీరు ఇచ్చిన అనుభవాలు మాకు గుణపాఠాలుగా మారాలని నేటి యువతకు మార్గదర్శం మీరేనని చెప్పారు.వయస్సు రీత్యా వృద్దాప్యం అనేది ప్రతి మనిషికి వచ్చేదేనని ఆరోగ్య సమస్యలు సహజమని ఎప్పటికప్పుడు తమ ఆరోగ్యం కాపాడుకుంటూ మంచి ఆహారం తీసుకోవాలన్నారు.వృద్దాప్యంలో ఉన్న తల్లిదండ్రులను రక్షణ పోషణ విషయంలో పిల్లలదే బాధ్యత అని బాధ్యతను విస్మరించి ప్రవర్తిస్తే సీనియర్ సిటిజన్స్ యాక్ట్ ప్రకారం ఫిర్యాదులు అందినట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు.ఓటింగ్ పర్సంటేజ్ తక్కువ ఉన్న ఏరియాలను దృష్టిలో పెట్టుకొని పూర్తిస్థాయిలో ప్రజలు పాల్గొనేలా కృషి చేయాలని అన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రాల్లో ఎన్ఎస్ఎస్,ఎన్‌సిసి వాలంటరీలను




ఏర్పాటు చేసి వృద్దులు,దివ్యాంగులు ఓటర్లకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రాల్లో వృద్దులకు వీల్‌చైర్ మరుగుదొడ్లు,త్రాగునీటి సౌకర్యం,ర్యాంపు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈసారి ఎన్నికల నిర్వహణలో హోం ఓటింగ్ ను ఎన్నికల నియమ నిబంధనలో పొందుపరచడం జరిగిందని,ఇందుకోసం దివ్యాంగులు 40 శాతం కంటే ఎక్కువగా ఉన్న వాళ్లు,అలాగే వృద్దులకు 80 సంవత్సరాలు పై బడిన వారి కోసం హోం ఓటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ అన్నారు.సాధ్యమైనంత వరకు పోలింగ్ స్టేషన్‌కే వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చూసుకోవాలన్నారు.ఈ హోం ఓటింగ్‌కి ఎలక్షన్ ఓటింగ్ రోజుకు 5 రోజుల ముందుగానే 12డి ఫాం ద్వారా అప్లై చేసినట్లయితే వారు ఇంటి నుండి ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ గత ఓటింగ్‌లో వారి వారి అనుభవాలను,వారి సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది.ఎలక్షన్ ఓటింగ్ యంత్రం ద్వారా సీనియర్ సిటిజన్స్‌కి ఓటింగ్ అవేర్నేస్ కార్యక్రమంలో భాగంగా ఇవియం,వివిప్యాట్ ద్వారా ఓటింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సీనియర్ సిటిజన్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సీనియర్‌సిటిజన్స్ కి పూలమాలలతో, శాలువాలతో జిల్లా కలెక్టర్ చేతులమీదుగా వారిని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర్,కలెక్టర్ రెవిన్యూ బిఎస్ లత,జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ బి.నరేష్,సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు హరి అశోక్‌కుమార్, రిటైర్డ్ ఎంప్లాయిస్ పెన్షనర్స్ అధ్యక్షులు గంగ రాజన్,సంబంధిత సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం

- ఓటర్ల జాబితా ముసాయిదా ప్రచురణ
- వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందించిన కలెక్టర్
- నిర్దేశించిన గడువు తేదిలోపు అభ్యంతరాలు తెలపాలి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఓటర్ల జాబితా ముసాయిదా ప్రచురణపై వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష మంగళవారం సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు సలహాలు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 02 ఎస్ఎస్ఆర్‌లో భాగంగా తెలంగాణ చత్తీస్‌ఘడ్,రాజస్థాన్,మధ్యప్రదేశ్,మిజోరాం ఈ నాలుగు రాష్ట్రాలకు సంబంధించి ఎన్నికల కమిషన్ ప్రత్యేక ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు.05.01.2023 రోజున అప్పుడు ఓటర్ జాబితా 2,23,867 మంది ఉన్నారని,పబ్లిష్ చేశామని అందులో జగిత్యాల అసెంబ్లీ కానిస్టెన్సీలో 2,13,387 ఓటర్స్,15 ట్రాన్స్ జెండర్స్‌తో కలిపి ఉన్నారని అన్నారు.మూడు నియోజకవర్గాలు కలిపి ఇందులో పురుషులు 3,14,576 ఉండగా స్త్రీలు 3,33,457 మంది అలాగే ట్రాన్స్ జెండర్స్ 17 మంది మొత్తం 6,48,500 మంది ఉన్నారని అన్నారు.అనంతరం 27.7.2023 మొదలుపెట్టి స్పెషల్ సమ్మర్ రీజన్ క్యాంపుల ద్వారా ఓటర్ల అవగాహన పెంచి ఎడిషన్స్ 5,365 ద్వారా అలాగే డిలిజన్స్ 900 పారదర్శకంగా ఎన్నికల నియమనిబంధనలు పాటిస్తూ ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించామని అన్నారు.దివ్యాంగులు ఓటర్స్ సంబంధించి రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరిస్తూ వివిధ పోలింగ్ స్టేషన్లలో వారికి మౌలిక




వసతులు కల్పిస్తున్నామన్నారు.ఫామ్ 8 ప్రకారం ఓటర్ నమోదుకు వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.21.08.2023 జిల్లాలో డ్రాఫ్ట్ పబ్లికేషన్లో పురుషులు 3,20,176 ఉండగా మహిళా ఓటర్స్ 3,39,266 మంది,ట్రాన్స్ జెండర్స్ 19 మందితో కలిపి 6,59,461 మంది ఉన్నారని 14,000 ఎడిషన్స్ చేసుకొని 2,853 డిలిషన్స్ ప్రకారం 11,000 ఓటర్స్ ఇంక్రీజ్ చేయడం జరిగిందని చెప్పారు.ఎన్నికల పర్సంటేజ్ ప్రకారం కోరుట్ల నియోజకవర్గంలో 0.88 ఉండగా జగిత్యాలలో 0.99,అలాగే ధర్మపురిలో 0.88 పర్సంటేజ్ ఉన్నదని వివరించారు.అనంతరం రాజకీయ పార్టీ ప్రతినిధులకు ఫైనల్ డ్రాఫ్ట్ ఓటర్ ఫైనల్ జాబితా ముసాయిదా అందించారు.

# కరీంనగర్ వార్త

### రాజా బహద్దూర్ వెంకట్ రాంరెడ్డి

# సేవలు మరువలేనివి

- ఓసి జెఏసీ నేత పోలాడి రామారావు

**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** విద్యా ఉపాధి రంగాల్లో ఓసీల్లోని పేదలకు తెలంగాణ రాష్ట్ర వైతాళికుడు, సంఘ సంస్కర్త రాజా బహద్దూర్ కొత్వాల్ వెంకట్రామిరెడ్డి సేవలు మరువలేనివని ఓసీ జెఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. వెంకట్రామిరెడ్డి జయంతి సందర్భంగా కరీంనగర్ పట్టణ ఎస్ఆర్ఆర్ కాలేజ్ చౌరస్తా వద్ద గల వెంకట్రామిరెడ్డి విగ్రహానికి పోలాడి రామారావు, నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమాఖ్య కార్యాలయంలో వెంకట్‌రామ్‌రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన



హామీల మేరకు రెడ్డి పేదల సంక్షేమం, ఇతర ఓసి పేదల అభ్యున్నతి కోసం ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెండ్యాల కేశవరెడ్డి, జున్నూతుల రాజిరెడ్డి, పెండ్యాల రాంరెడ్డి, నల్లా కొండాల్ రెడ్డి, ఏనుగు చొక్కా రెడ్డి, చింతిరెడ్డి రమణా రెడ్డి, కర్ర అనంతరెడ్డి, బండ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ బీసీలకు 23 సీట్లేనా ఇదెక్కడి న్యాయం

- బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితాలో సామాజిక న్యాయం పాటించలేదని అగ్రకులాలకే అధిక సీట్లు కేటాయించారని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ బీసీ సంఘం కార్యాలయంలో మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. టికెట్ కేటాయింపులో జనాభాలో 10 శాతం ఉన్న అగ్రకులాలకు 50 శాతం, బీసీల్లో 56 శాతం ఉన్న బీసీ కులాలకు 20 శాతం మాత్రమే బిఆర్ఎస్ పార్టీ సీట్లు కేటాయించిందని, 115 మందితో ఉన్న జాబితాలో ఓసీలే 58 మంది ఉన్నారన్నారు. ఈ బిఆర్ఎస్ పార్టీ బీసీలను పూర్తిగా విస్మరించి 5-6 మున్నా రెడ్లకు 40 స్థానాలను కేటాయించడం ఎంతవరకు సమంజసం అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఈ బిఆర్ఎస్ పార్టీకి ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలు తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. మిగతా రాజకీయ పార్టీలు కూడా బీసీలకు 50 శాతం టికెట్లు కేటాయించాలని, లేదంటే ఆ పార్టీలను వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని తెలియజేశారు. బీసీలు కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే చూస్తున్నటువంటి ఈ యొక్క వివిధ పార్టీలకు రాబోయే రోజులలో బీసీలు తమ కర్తవ్యాన్ని గుర్తెరిగి బీసీల అభివృద్ధి కొరకు పాటుపడే వారికి ఓటేసి బీసీల రాజ్యాధికారం దిశగా పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కరీంనగర్ ఫోక్స్ ఆర్ట్ అకాడమీ వారి ఆధ్వర్యంలో..

## గ్రామీణ కళాజ్యోతి అవార్డు పొందిన రంగస్థల కళాకారుడు

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండల రంగస్థల కళాకారుల కమిటీ అధ్యక్షుడు శ్రీరామోజురాజ్‌కుమార్ కరీంనగర్ ఫోక్స్ ఆర్ట్ అకాడమీ వారి గ్రామీణ కళాజ్యోతి అవార్డు అందుకున్నారు. ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కరీంనగర్‌లోని ఫిలిం భవన్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మేయర్ వై సునీల్ రావ్, నిర్వాహకులు కృపాదానం, సల్వాజి ప్రవీణ్, రంగస్థల కళాకారుల జిల్లా అధ్యక్షులు వంగ సుధాకర్ చేతుల మీదుగా ఈ అవార్డు తీసుకున్నట్లు రాజ్‌కుమార్ తెలిపారు. రాజ్‌కుమార్ మాట్లాడుతూ తమ రంగస్థల కళాకారుల బృందం సమిష్టిగా, పరస్పర సహకారంతో చేసిన కృషి ఫలితమే ఈ అవార్డు రావడం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. చిగురుమామిడి మండల రంగస్థల కళాకారులు కళామతల్లికి చేస్తున్న సేవలను గుర్తించి గ్రామీణ కళాజ్యోతి అవార్డు ఇచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు.



రంగస్థల కళాకారులు మల్లం బాలయ్య, పెనుకుల తిరుపతి, కుతాడి కొమురయ్య, మల్లం శ్రీనివాస్, శ్రీరామోజు మణికంఠ, మధుసూదన్, కొమురయ్య పాల్గొన్నారు.

# వంద రోజులు కష్టపడితే పడితే అధికారం మనదే...

### -ఏఐసీసీ కార్యదర్శి క్రిస్టోఫర్ తిలక్

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కేవలం నాలుగు నెలల సమయం మాత్రమే ఉందని,ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వంద రోజులు కష్టపడితే అధికారం మన సొంతం అవుతుందని ఏఐసీసీ కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు క్రిస్టోఫర్ తిలక్ అన్నారు.తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలోని ఓ ఫంక్షన్ హాల్లో మానకొండూర్ నియోజక వర్గ ముఖ్యకార్యకర్తలు సమావేశం మంగళవారం నిర్వహించారు.ముఖ్య అతిథులుగా క్రిస్టోఫర్ తిలక్,మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్,డీసీసీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్య నారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్త 100 రోజులు అహర్నిషలు కష్టపడాలని సూచించారు.రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు.గత తొమ్మి దేళ్ళ నుండి ముఖ్యమంత్రి కేసీఆర్,ప్రధాన మంత్రి మోడీ నుంచి నేర్చుకున్నది కేవలం ప్రజలకు వినోదాన్ని పంచడం మాత్రమే అన్నారు. దేశంలో 24 గంటలు కథలు చెబుతూ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు.కానీ రాష్ట్రంలో యువతకు కావలిసిన ఉద్యోగాల్లో గాని,విద్యావిషయంలో గాని దళిత సాధికారత మహిళా సాధికారత విషయంలో గాని వెనుకబడిన వర్గాలకు చేసింది ఏమిలేదు.బీఆర్ఎస్ పార్టీలో కుటుంబ పాలనతో ప్రజల సొమ్మును వెనకేసుకుంటున్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు చెబుతూ ప్రజలను చైతన్య పరచాలని బీర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో పేద ప్రజలకు న్యాయంజరగలేదని బీఆర్ఎస్,బీజేపి ఒక్కటేనని ప్రజలకు వివరించాలని సూచించారు.కార్యక్రమంలో అన్ని నియోజక వర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ బహదూర్ జయంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



శ్రీ రాజ బహదూర్ వెంకటరామిరెడ్డి జయంతి వేడుకలు మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల రెడ్డి సంఘం అధ్యక్షులు గడ్డమీది శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన రెడ్డి సంఘం భవనంలో జయంతి వేడుకలను నిర్వహించగా, ముఖ్యఅతిధిగా ఎల్లారెడ్డిపేట గ్రామ సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డి హాజరయ్యారు. జయంతిని పురస్కరించుకుని వెంకటరామిరెడ్డి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీపీ వంగ కరుణ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మోతే రాజిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ హనుమంతరెడ్డి, నాయకులు అక్కపల్లి రాజనర్సింహరెడ్డి, లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, రామచంద్రారెడ్డి, ఓలాద్రి, ఎల్లారెడ్డి, లింగారెడ్డిగారి అర్జున్‌రెడ్డి, సంజీవరెడ్డి, లతారెడ్డి, శేఖర్‌రెడ్డి, చందుపట్ల రాజిరెడ్డి, శ్రావణ్‌రెడ్డిలతో పాటు వివిధ గ్రామాల రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అందుబాటులో దంత సంబంధిత వ్యాధి చికిత్సలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని పామాజిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో దంత సంబంధిత వ్యాధీ చికిత్సలు చేయనున్నట్లు ఆస్పత్రి సూపరీన్‌డెంట్ ఏవి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం దంత వ్యాధీ గ్రస్తులకు ఆస్పత్రిలో చికిత్సలు అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దంత సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆస్పత్రిలో అందుబాటులో మందులు ఉన్నట్లు తెలిపారు. ఎవ్వరికైనను దంతాలు బాగా చెడిపోయిన పక్షంలో అట్టి దంతాలను తీసివేసి అధునాతన వైద్య సదుపాయాల కోసం వారిని అందుబాటులోని సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రికి పంపిచనున్నట్లు వివరించారు. దంతాలతో బాధపడే ప్రతీఒక్కరు ప్రభుత్వ అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు వంశీధర్‌రెడ్డి, సృజన్, స్టాఫ్ నర్సులు రుబీనా, సత్య, జన్ని, ఏఎన్ఓ అంజయ్య, ల్యాబ్‌టెక్నిషియన్ సతీష్‌లతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ శాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి దాదాపు 60 కోట్ల రూపాయల రోడ్లు నియోజకవర్గానికి మంజూరు చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపి,సీనియర్ నాయకులు దయాకర్‌రావు గారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.

## ప్రజా ప్రదర్శన సభ విజయవంతం చేయాలి

### -మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



మణిపూర్ మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలకు వ్యతీరేకంగా ఈ నెల 25న జిల్లా కేంద్రంలో తలపెట్టిన ప్రజా ప్రదర్శన సభను విజయవంతం చేయాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం పిలుపునిచ్చారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలో దోసలగూడెం పాటీ రాజం విగ్రహాం ఎదుల ప్రజా ప్రదర్శన సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చందాపూర్ గ్రామంలోని మహిళలను వివస్త్రాలను చేసి సభ్య సమాజం తలదించుకునేలా ముకుమ్మడి అత్యాచారం చేశారని అడ్డువచ్చిన తండ్రి, కొడుకును అతి దారుణంగా చంపెశారని ఆవేదన వ్యక్తంచేశారు, 150 మంది ఊచకోతకు గురైన వారిలో ఎక్కవ మంది మహిళలే ఉన్నారని తెలిపారు. అక్కడ జరుగుతున్న ఆకృత్యాలకు వ్యతీరేకంగా తలపెట్టిన ప్రజా ప్రదర్శన సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దోసల ఉపేంద్ర, లక్కం బాబు, పిట్ల వెంకటీ, దోసల శంకర్, రమేష్, నాందేడ్ మనోజ్‌కుమార్, రాంచంద్రం, సతీష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలి

### -కర్ణాటక ఎమ్మెల్యే ధీరజ్ మునిరాజు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అధికారమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని కర్ణాటక ఎమ్మెల్యే ధీరాజ్ మునిరాజు పిలుపు నిచ్చారు. ఎమ్మెల్యే ప్రవాసు యోజన కార్యక్రమంలో భాగంగా మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి బూతు కమిటీ, పార్టీ నాయకులతో సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సంర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు గ్రామ గ్రామాన ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ముందుగా గ్రామాలలో పూర్తి స్థాయిలో బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. రానున్న ఎన్నికలలో సిరిసిల్ల నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేయడానికి ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్, చక్రధర్‌రెడ్డి, మట్ట వెంకటేశ్వర్‌రెడ్డి, రెడ్డబోయిన గోపి, మల్లారెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు గంట అశోక్, ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ కొక్కు దేవేందర్‌యాదవ్, మురళీమోహన్, దోమకొండ కృష్ణకాంత్, మహేష్ యాదవ్, పరుశరాంగౌడ్, అన్వర్, రమేష్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## ఆయుష్ వైద్య శిబిరానికి విశేష స్పందన

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామంలో మండలంలో పోతిరెడ్డిపల్లి ఆయుష్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వహించిన ఉచి త వైద్య శిబిరానికి విశేష స్పందన లభిం చింది. ఈ శిబిరానికి సుమారు 100 మంది రోగులు హాజరు కాగా వైద్యుడు రవీందర్ పరీక్షలు నిర్వహించి రోగికి తగిన పద్ధతుల్లో ఉచిత మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొల్లూరి సంధ్య, బాపు రావు, కార్యదర్శి, ప్రతాప్, ఉప సర్పంచ్ దామోదర్ రెడ్డి, ఫార్మాసిస్ట్ అనిల్ కుమార్, ఆశా కార్యకర్త రజితతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

వీణవంక, ప్రభాత వార్త:




రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులకు అందించాల్సిన ఉపకార వేతనాలు, రియంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా రాష్టం వారి జీవితాలతో ఆడుకుంటున్నారని ఆరోపించారు. వీణవంకకు మంజూరైన మహాత్మ జ్యోతి పూలే రెసిడెన్షియల్ పాఠశాలను వీణవంకకు తీసుకు రావాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా పాడుబడ్డ భవనాలలో హస్టళ్ళను కొనసాగిస్తున్నారని వెంటనే ప్రభుత్వం విద్యార్థులకు సంక్షేమంతో పాటు నాణ్యమైన విద్యానందించాలని అన్నారు.

## ఎంపిడివో కుటుంబానికి ప్రజా ప్రతినిధుల పరామర్శ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన తిమ్మాపూర్ ఎంపిడివో చింతల రవీందర్ రెడ్డి, కోర్కల్ మాజీ విండో ఛైర్మన్ చింతల సంపత్ రెడ్డిల మాతృమూర్తి చింతల రాధమ్మ గత వారం రోజుల క్రితం మృతి చెందగా సమాచారం అందుకున్న వీణవంక జడ్‌పిటిసి వనమాల సాధవా రెడ్డి, తిమ్మాపూర్ మండలం సర్పంచులు గాండ్ల శ్రీనివాస్, పారిపల్లి రాజిరెడ్డి, తిరుపతి రెడ్డి, నాయకులు హన్మండ్ల రాజిరెడ్డి, పోరండ్ల కిరణ్ లు మంగళవారం రెడ్డిపల్లి గ్రామానికి చేరుకుని మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నేడు సర్వసభ్య సమావేశం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో బుధవారం సర్వసభ్య సమావేశం జరగనున్నట్లు ఎంపిడివో రామ్మోహన చారి తెలిపారు. మండలంలోని సర్పంచులు,ఎంపిటిసిలు,వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ పద్మశాలీలకు అన్యాయం చేసింది

**- పెద్దపల్లి బిఆర్ఎస్ టికెట్ బొద్దులకు కేటాయించాలి- పద్మశాలీలను గుర్తించని పార్టీలను బొందలో కలుపుతాం** కొరకు,

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ పార్టీ పద్మశాలీలకు అన్యాయం చేసిందని పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయిల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిరి మహేందర్ అన్నారు. పట్టణంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో జనాభా ఉన్న పద్మశాలీలను కెసిఆర్ చిన్న చూపు చూస్తూ పద్మశాలీలు ఎక్కువగా ఉన్న నియోజక వర్గాలలో అగ్రవర్ణాలకు టికెట్లు కేటాయిస్తూ ఆధిపత్యం చెలాయిస్తూ, పద్మశాలీల ఓట్లతో గెలుస్తూ పద్మశాలీలను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపల్లి నియోజక వర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ నియోజక వర్గ వ్యాప్తంగా తన అనుచరగనతో సేవా కార్యక్రమాలు చేయిస్తూ, పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని, అలాంటి వ్యక్తిని కాదని, అన్ని సర్వేలు దాసరి మనోహర్ రెడ్డికి వ్యతిరేకంగా ఉన్నప్పటికీ టికెట్ కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. పెద్దపల్లి నియోజక వర్గంలో 35వేల పైచిలుకు పద్మశాలీల ఓట్లు రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి వేసే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. నియోజక వర్గంలో దాసరి మనోహర్ రెడ్డి పద్మశాలీల కమ్యూనిటీ కమ్యూనిటీ భవన స్థలాలు కేటాయించకపోవడం పద్మశాలీలపై ఉన్న ప్రేమ అర్థమవుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో పద్మశాలీలందరూ ఏకతాటిపైకి వచ్చి బిఆర్ఎస్‌కు గుణ పాఠం చెప్తామని అన్నారు. ఇప్పటికైనా కెసిఆర్ పద్మశాలీలను గుర్తించి పెద్దపల్లి బిఆర్ఎస్ టికెట్ జూలపల్లి జడ్పిటిసి యువ నాయకుడు, విద్యా వేత్త బొద్దుల లక్ష్మణ్‌కు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేర్గు యాదగిరి, గాదాసు రవి, బూర్ల ధనుంజయ్, స్వతంత్ర కుమార్, పెగడ చందు, కొండ సత్తయ్య, తుమ్మ రాములు, దూడం ఆంజనేయులు, మెరుగు వెంకటేష్, కుర్మ చంద్రమౌళి, కుర్మ రమేష్, బొద్దుల వెంకన్న, పద్మ, ఏల్ల రాజు, బండి సతీష్, బొద్దుల సాయినాథ్ తదితరులున్నారు.

## చల్మెడ గూటికి చందుర్తి మండల సర్పంచ్‌లు

చందుర్తి, ప్రభాతవార్త.

వేములవాడ నియోజక వర్గ బిఆర్ఎస్ టికెట్ చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ అధినేత చల్మెడ లక్ష్మీనర్సింహ రావుకు కేటాయించడంతో చందుర్తి మండల సర్పంచ్‌ల ఫోరం మంగళవారం లక్ష్మీనర్సింహ రావును కలిశారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కమలాకర్ రావు ఆధ్వర్యంలో జోగాపూర్ సర్పంచ్ మ్యాకల వర్మ రాములు, నర్సింగాపూర్ సర్పంచ్ రావల్లి గంగాధర్, రామన్నపేట సర్పంచ్ దుమ్ము అంజయ్య, మల్యాల సర్పంచ్ లక్ష్మీనారాయణ గౌడ్, సనుగుల సర్పంచ్ లింగం పల్లి కరుణాకర్, కిష్టంపేట సర్పంచ్ అంబిరే కల్పన నరేష్ తదితరులు కరీంనగర్‌లో లక్ష్మీనర్సింహ రావును తన నివాసంలో కలిసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలుపునకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్‌లు తెలిపారు. ఇప్పటికే ఎన్గల్ సర్పంచ్ లింగంపల్లి సత్తయ్య, కొత్తపేట సర్పంచ్ పిట్టల లాస్య తదితరులు లక్ష్మీనర్సింహ రావును కలిశారు. బిఆర్ఎస్ టికెట్ వచ్చిన నేపథ్యంలో లక్ష్మీనర్సింహ రావు శిబిరానికి ఒక్కొక్కరు చేరుతూనే ఉన్నారు. టికెట్ రాక ముందు నుంచి కెడిసిసి డైరెక్టర్ జలగం కిషన్ రావు,



లింగంపేట ఎంపిటిసి రమేష్ రావు ముందుండి చందుర్తి మండలంలో లక్ష్మీనర్సింహ రావు కార్యకలాపాలను కొనసాగించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్యతోపాటు పలువురు మండల ప్రజాప్రతినిధులు లక్ష్మీ నర్సింహ రావును కలిసేందుకు సిద్ధమయ్యారు.

## రామగుండం నగరంలో బయో మైనింగ్ ఏర్పాటు చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



నగరంలో బయో మైనింగ్ ఏర్పాటు చేయాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. గోదావరి నది బొద్దున చెత్త గుట్టల్లాగా ఏర్పడి ప్రజల ప్రాణాలకు హానీ కలుగుతుందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంగళవారం ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ బృందం నాయకులు డంపింగ్ యార్డ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలోని 50 డివిజన్లలో సుమారు 3లక్షల నుంచి 4లక్షల వరకు జనాభా ఉన్నప్పటికీ 93 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కలిగిన నగరంలో రోజుకు 115 మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ జరుగుతుందని, అయితే నగరంలోని చెత్తను గోదావరి ఒడ్డున తీసుకెళ్లి డంపింగ్ చేస్తున్నారని, దీని వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు, అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన చెందుతూ కార్పోరేషన్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం, నగర పాలక సంస్థ పరిధిలో ఖాళీ స్థలాన్ని చెత్త డంపింగ్ కోసం పరిశీలించి, నగర శివారులో బయో మైనింగ్ విధానం అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు రేణికుంట్ల నరేంద్ర, బూడిద హర్ష, హనుమండ్ల వెంకటేష్, అనిల్, భారత్ కుమార్ తదితరులున్నారు.

## కోరుకంటికి ఘన స్వాగతం

**గెలుపే లక్ష్యంగా అందరూ పని చేయాలి: ఎమ్మెల్యే చందర్**

పాలకుర్తి, ప్రభాతవార్త.



రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు బిఆర్ఎస్ టికెట్ ఖరారు కావడంతో హైదరాబాద్ నుంచి వస్తున్న ఆయనకు బసంతనగర్ టోల్ ప్లాజా వద్ద పాలకుర్తి బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అన్ని గ్రామాల నుంచి సర్పంచ్‌లు, ఇతర ప్రజా ప్రతినిధులు, క్రియాశీల కార్యకర్తలు, నాయకులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున టోల్ ప్లాజాకు చేరుకున్నారు. చందర్ రాక కోసం గంటల తరబడి కార్యకర్తలు ఆట పాటలతో వేచి ఉన్నారు. టోల్ ప్లాజా వద్దకు చేరుకున్నచందర్‌కు కార్యకర్తలు, నాయకులు పూలమాలలు, బొకేలతో అందజేసి సత్కరించారు. టపాసులను కాల్చి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ మరోసారి తనకు టికెట్ ఖరారు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల యుద్ధ భేరిలో కార్యకర్తలంతా గెలుపే లక్ష్యంగా పని చేయాలని నాయకులకు, ప్రజాప్రతినిధులకు పిలుపునిచ్చారు. కొంత మంది ఎమ్మెల్యే టికెట్ ఆశించి నిరాశ చెందినప్పటికీ అందరితో కలిసి నియోజక వర్గంలో బిఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా చందర్ పేర్కొన్నారు. కెసిఆర్ నాయకత్వంలోనే సంక్షేమ పథకాలే రామగుండంలో రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండాను ఎగురవేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఇంజపురి నవీన్, ఎర్రం స్వామి, దుర్గం జగన్, కోల లత, పొన్నం సాగర్, కొండ్ర చందర్, కొప్పు రాజేశం, అల్లం రాజయ్య, మల్లెత్తుల శ్రీనివాస్, షేర్ల లక్ష్మీపతి, ఎండి.సర్వర్, గంగాధరి రమేష్, తంగెడ అనిల్ రావు, గద్వాల నరేష్, కాసర్ల కిరణ్, కాసర్ల ఆశాలు, మాదాసు సతీష్, మాదాసు అరవింద్‌తోపాటు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు హాజరయ్యారు.

## గీత కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి

చందుర్తి, ప్రభాతవార్త.

ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి పడి మృతి చెందిన, గాయపడ్డ గీత కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని సర్వాయి పాపన్న గీత పారిశ్రామిక సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సంపూనూరి మల్లేశం గౌడ్, గోప రాష్ట్ర అధ్యక్షులు అమరగాని శ్రీనివాస్ గౌడ్‌లు మంగళవారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం గౌడ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. గీత కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని వినతి పత్రంలో కోరారు.

# పెద్దపల్లి వార్త



## రాజ బహదూర్ వెంకట్ రాంరెడ్డి జయంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మర్రిగడ్డ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శ్రీ రాజబహదూర్ వెంకట్ రాంరెడ్డి జయంతి వేడుకలను మంగళవారం స్థానిక రెడ్డి సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘ సభ్యులు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు దూది శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి దారం కావ్య శ్రీ బాల్ రెడ్డి, నాయకులు ఎడమల నాగరాజు రెడ్డి, నాయిని బాపు రెడ్డి, ఏరెడ్డి వెంకట్ రెడ్డి, సంతపురి బాల్ రెడ్డి, రాంరెడ్డి నారాయణ రెడ్డి, కృష్ణ రెడ్డి, రాజు రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆదిత్య రెడ్డి, తిరుపతి రెడ్డి, లచ్చి రెడ్డి, లింగారెడ్డి, మహిపాల్ రెడ్డి, శంకర్ రెడ్డి తదితరులున్నారు.

## ఐఎల్ఓ నిర్వహించే ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులకు ఎంపికైన వికాస్ కుమార్ యాదవ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) నిర్వహించే ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులకు ఐఎన్‌టియుసి యువ కార్మిక నాయకుడు వికాస్ కుమార్ ఎంపికయ్యారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) ఆధ్వర్యంలో ఆసియా పసిఫిక్ ప్రాంతంలో వర్తక ఒప్పందాలతో కార్మిక సామాజిక నిబంధనలను బలోపేతం చేయడంలో ట్రేడ్ యూనియన్ నిర్వహించాల్సిన పాత్ర వంటి విషయాలను బోధించే శిక్షణ తరగతుల కోసం ఐఎన్‌టియుసి తరుపున వికాస్ కుమార్ యాదవ్‌ను నామినేట్ చేశారు. అతి చిన్న వయస్సులోనే తనకు అవకాశం కల్పించిన ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, ఐఎన్‌టియుసి నేషనల్ సెక్రటరీ చంద్రశేఖర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండం పారుపల్లి గ్రామానికి చెందిన మేకల రజిత ఇటీవల అనారోగ్యానికి గురి కాగా, ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా, 13500 రూపాయల చెక్కు మంజూరు అయ్యింది. ఈమేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మేకల రజితకు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎడవేన కమలాకర్, పార్టీ సీనియర్ నాయకులు పీక శంకర్, బోద లక్ష్మణ్, యూత్ ప్రెసిడెంట్ పర్స కిషోర్, ఉపాధ్యక్షులు సలాకుల రాకేష్, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుముల ప్రదీప్, ఇనుముల సాయి కిరణ్, మంజూల, లక్ష్మయ్య తదితరులున్నారు.

# సందడిగా మారిన చొప్పదండి టిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

గంగాధర ప్రభాతవార్త:

చొప్పదండి నియోజక వర్గం శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌కు మరోసారి టికెట్ రావడంతో బూర్గుపల్లిలోని తన క్యాంపు కార్యాలయం సందడిగా మారింది. నియోజకవర్గంలోని మండలాలను అభివృద్ధి చేయడంలో అత్యంత చొరవ తీసుకుని అభివృద్ధి పథం వైపు నడిపిస్తున్నందుకు టికెట్ వచ్చిందంటూ చర్చించుకుంటున్నారు. కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున క్యాంపు కార్యాలయానికి చేరుకుని మద్దతు ప్రకటిస్తు న్నారు. మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామంటూ హామీ ఇస్తున్నారు. మరోసారి ప్రజల ఆశీస్సులు ఉంటే నియోజకవర్గం మరింత అభివృద్ధి జరుగుతుందని కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు ఆశబావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎపిడిఎస్ దళిత ఉద్యోగ సంఘం




ఉపాధ్యాక్షులుమేకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

# బాలికల గురుకులంలో ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాలలో స్వాగతత్సోవ వేడుకలనుఅంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు గురుకులంలో నూతనంగా 5వ తరగతిలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్స రంలో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఈ వేడుకలను ఏర్పాటు చేయగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. తెలంగాణ సాంప్రదాయ బద్దంగా ఆటపాటలతో భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా విద్యార్థులు తమ ప్రతిభను చూపారు. ఈసందర్భంగా గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు నిర్దిష్ట ప్రణాళికను రూపొందించుకుని ఉపాధ్యాయుల సూచనల మేరకువిద్యను కొనసాగిస్తే ఆశించిన ఫలితఆలు పొందవచ్చునిఅన్నారు. ఈ కార్యక్రమంలో పెరెంట్స్ కమిటి ఛైర్మెన్ సంబోజి శేఖర్, ప్రధాన కార్యదర్శి సానది వెంకటేష్, కోశాధికారి బి. శంకర్, ఉపాధ్యాక్షులు బి. విజయ, ఎల్. అజయ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి లిఖిత ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్ సంపత్, సభ్యులు సదానందం, లచ్చయ్య, శ్రీనివాస్, సుధాకర్, సంపత్, శంకర్ రెడ్డి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరెల్లి చంద్రశేఖర్‌కు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:



తెలంగాణ విద్యా చైతన్య వేదిక ఆద్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కి చెందిన తెలంగాణ గౌడ ఉద్యమ కారులకు కరీంనగర్ ఫిల్మ్ భవన్‌లో ఘనంగా సన్మానం చేశారు. ఇందులో భాగంగా చొప్పదండి నియోజక వర్గం నుండి చొప్పదండి మాజీ మార్కెట్ కమిటి ఛైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్‌కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావేదిక రాష్ట్ర అద్యక్షులు బత్తిని సత్యనారాయణ గౌడ్, గ్రంథాలయ ఛైర్మెన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, సుడా డైరెక్టర్‌లు మంద రమేష్ గౌడ్, వల్లాల శ్రీనివాస్ గౌడ్, గౌడ శంఖారావం ఎడిటర్ అమరగాని శ్రీనివాస్ గౌడ్, కార్పొరేటర్ గగ్గిళ్ల శ్రీనివాస్ గౌడ్, జిల్లాకు చెందిన వివిధ గౌడ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గంగాధర మండలంలోని దేవాలయాలకు నిధులు మంజూరు

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండలంలోని ప్రముఖ ప్రధాన దేవాలయాల అభివృద్ధికి చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మండలంలోని గర్శకుర్తి గ్రామానికి చెందిన రామలయానికి 10 లక్షలు, కొండన్నపల్లి గ్రామ సహస్ర లింగేశ్వరస్వామి దేవాలయానికి 10 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోగ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వెంకటయ్యపల్లిలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండలంలోని వెంకటయ్యపల్లి గ్రామంలో పరిసరాల పరిశుభ్రత అంశాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించినట్లు సిరిమల్ల మేఘరాజ్ తెలిపారు. గ్రామంలో విస్తృత ప్రాచరం చేసి చైతన్యవంతమైన కార్యక్రమాన్ని తెలంగాణ సాంస్కృతిక సారధి కరీంనగర్ జిల్లా కళాకారులు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరిమల్ల మేఘరాజ్, కళాకారులు వొల్లాల వాణి, వడ్లకొండఅనిల్‌కుమార్, మహదేవుని శ్రీదర్, గూడెల్లి కోమల, ఎండి ఆసియా, ఎండినిజామోద్దిన్, మిట్ట సౌమ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్‌ఐలాండ్‌లో అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని లిటిల్‌ఐలాండ్ పాఠశాలలో షీటిమ్, పోలీస్ బృందం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోషల్‌మీడియాలో జరుగుతున్న నేరాలు వాటి బారిన పడకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలలసంరక్షణ హక్కులు సైబర్‌నేరాలు, చెప్పకుండా ఫోటోలు వీడియోలు పోస్టు చేసే సమయంలో తీసుకోవల్సిన పలు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైని ఐపిఎస్ మహేష్ బిగీతే, కరస్పాండెంట్ కడారి రవికుమార్, షీటీమ్ సభ్యులు బ్లూకోర్ట్ సిబ్బంది పోలీసు కళాబృందం ఇంచార్జీ ఎఆర్ ఎస్సై ముల్కాల కాంతయ్య, షీటీమ్స్ సభ్యులు పాల్గొన్నారు.

# బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

ముత్తారం, ప్రభాతవార్త.

మంథని నియోజక వర్గ ఎమ్మెల్యే టికెట్‌ను పుట్ట మధూకర్ ఖరారు చేస్తూ సిఎం కెసిఆర్ ప్రకటించిన సందర్భంగా నేడు ఉదయం 9గంటలకు కమాన్‌పూర్ మండలం గొల్లపల్లి నుంచి మంథని వరకు జరిగే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పిలుపునిచ్చారు. బైక్ ర్యాలీకి మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగల్ విండో ఛైర్మన్, డైరెక్టర్లు, రైతు బంధు అధ్యక్షులు, మహిళా పార్టీ అధ్యక్షులు, గ్రామ శాఖల అధ్యక్షులు, యూత్ నాయకులు, యూత్ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి

చందుర్తి, ప్రభాతవార్త.



అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చందుర్తి ఎంపిపి బైరగోని లావణ్య రమేష్ అన్నారు. చందుర్తి మండలం కొత్తపేట గ్రామానికి నూతనంగా మంజూరైన అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపిపి బైరగోని లావణ్య రమేష్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి చిన్న గ్రామాన్ని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసి, స్వయం పరిపాలన అందిస్తుందని తెలిపారు. నూతనంగా కొత్తపేట గ్రామానికి అంగన్‌వాడీ టీచర్‌తోపాటు పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, కొత్తపేటకు ప్రభుత్వం అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పిట్టల లాస్య ప్రసాద్, ఎంపిటిసి పెగ్గర్ల రమేష్ రావు, ఐసిడిసి సూపర్ వైజర్ శంకరమ్మ, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

# కురుమ హనుమాన్ దేవాలయంలో ఘనంగా పూజలు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని కురుమ సంఘం హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు శ్రావణమాసం తోలి మంగళవారం సందర్బంగా ఆలయంలో హనుమాన్ చాలిసా పారాయణం చేసి భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హనుమాన్ దేవాలయ సేవా సమితి గ్రూప్ సభ్యుల సమక్షంలో కొంతమంది దాతల సహకారంతో కురుమ సంఘం ఆద్వర్యంలోఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ రమణకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఉమ్మడి కరీం నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమ ణను వారి నివా సంలో మర్యాద పూర్వ కంగా కలిసి ధన్యవా దాలు తెలిపిన జగి త్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్. ఈ సందర్బ ంగా ఎమ్మెల్సీ ఎల్. రమణ ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు.

# వేములవాడ బిఆర్ఎస్ నేతల బుజ్జగింపు

**వేములవాడ ప్రభాతవార్త:**

వేములవాడ లో బిఆర్ఎస్ నేతలకు బుజ్జగింపు ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబుకు టికెట్ ఇవ్వకుండా లక్ష్మినర్సింహరావుకు కేటాయించడంతో వేములవాడ బిఆర్ఎస్‌లో లుకలుకలు మొదలయ్యాయి. దీంతో నేతల ఇతర పార్టీల వైపువెళ్లకుండా కట్టడి చేస్తున్నారు. వేములవాడ మున్సిపల్ కౌన్సిలర్లను ఒక వర్గం బుజ్జగించే ప్రయత్నం చేస్తుండగా రూరల్ ప్రజా ప్రతినిధులతో చర్చలు జరిపారు. మంగళవారం రోజున ఓ ప్రైవేట్ పంక్షన్ హాల్‌లో పార్టీ జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య వేములవాడ రూరల్ ప్రజా ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారికి హితోపదేశం చేశారు. పార్టీ నుంచి చేజారిపోకుండా తనదైనశైలిలో వారికి నచ్చజెప్పేప్రయత్నం చేశారు. పార్టీ పెద్దలు



నియోజకవ్గరంలోని టిఆర్ఎస్ నేతలతో ప్రత్యేక సమావేశం అవుతారని త్వరలోనే కేటిఆర్ సారథ్యంలో సభ ఉంటుందని తెలిపారు. అందరం సమిష్టిగా నియోజక వర్గ ఎమ్మెల్యే గెలుపుకోసం కృషి చేయాలని కోరారు. అతి త్వరలో వివాదాలు సద్దుమనిగి పోతాయని నచ్చ చెప్పారు. ప్రతి ఒక్కరిని పార్టీ కాపాడుకుంటుందని చెప్పారు. ఎవరి మాటలకు లొంగకుండా పార్టీ పటిష్టత, అభ్యర్థి గెలుపు కెసిఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేసే వరకు ప్రతిఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే రమేష్ బాబు పార్టీలో ఉంటాడా.. ఇతర పార్టీలోకి వెళ్తాడా... అనే కోణంలో కొందరు నేతలు ఆలోచిస్తూం ఏ నిర్ణయం తీసుకోకుండా ఉండే పరిస్థితి నెలకొంది. ఒకవేళ ఎమ్మెల్యే ఇదే పార్టీలో కొనసాగితే తొందరపడి చెలిమెడ గ్రూప్ లోకి వెళితే తర్వాత పరిణామాలు వేరేలా ఉంటాయని ఆలోచిస్తున్నారు. మరోవైపు పార్టీ అభ్యర్థి చెలిమెడ నేతలను విడివిడిగా కలుస్తూ మద్దతు కోరుతున్నారు. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.

# చల్మెడపై అభిమానం చెన్నమనేనిపై అసంతృప్తి

- చల్మెడకు టికెటు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన తెలంగాణ ఉద్యమకారుడు
- టికెట్ వచ్చిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని రాజన్నకు తలనీలల సమర్పణ
- నాడు వివక్ష...నేడు విలువ అంటూ వ్యాఖ్యలు
- ఉద్యమకారులందరం ఏకమై చల్మెడ గెలుపు కొరకు కృషి చేస్తామని హామీ



**వేములవాడ ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ అభ్యర్థిగా చల్మెడ లక్ష్మినర్సింహరావును ప్రకటించిన నేపథ్యంలో ఆయన అభిమానుల సంతోషానికి అవధులు లేకుండా పోతున్నాయి. ఎవరికి నచ్చిన రీతిలో వారు సంబరాలు జరుపుకుంటూ చల్మెడపై వారికి ఉన్న అపారమైన అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఈ క్రమంలోనే రుద్రంగి మండల కేంద్రానికి చెందిన వెంగల కొమురయ్య గౌడ్ అనే తెలంగాణ ఉద్యమకారుడు చల్మెడకు టికెటు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం వేములవాడ రాజన్నకు తలనీలాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2001 నుండితెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాదించేంతవరకు ఉద్యమాన్నే ఊపిరిగా చేసుకుని బ్రతికిన తనకు ప్రస్తుత ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు నాయకత్వంలో అడుగడుగునా అన్యాయమే జరిగిందని ఉద్యమకాలం నుండి నేటి వరకుదాదాపు 500 కార్యక్రమాలకు పైగా నిర్వహించి రుద్రంగి ప్రాంతంలో తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసి ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను ఆకాంక్షను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విజయవంతమైన తనకు రమేష్‌బాబు హయంలో సరైన గుర్తింపు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇక్కడి పరిస్థితులను గమనించిన సిఎం కెసిఆర్ పార్టీ వేములవాడ నియోజకవర్గ అభ్యర్థిగా చల్మెడ లక్ష్మి నర్సింహరావుకు టికెట్ కేటాయించడం చాలా సంతోషంగా ఉందని ఇకనుండి నియోజకవర్గంలోని ఉద్యమకారులందరికి తగిన గౌరవం దక్కుతుందనే ఆశాబావం వ్యక్తం చేశారు. గతంలో అడుగడుగునా అనిచివేతకు గురైన ఉద్యమకారులందరం ఏకమై చల్మెడ లక్ష్మినర్సింహరావు గెలుపుకొరకు ఆహర్నిషలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# పర్యావరణాన్ని కాపాడాలి

**- ఆర్జీ 3 జిఎం ఎన్.సుధాకర్ రావు**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



పర్యావరణం కలుషితం కాకుండా కాపాడటం మనందరి బాధ్యత అని ఆర్జీ 3 జిఎం ఎన్.సుధాకర్ రావు అన్నారు. మంగళవారం ఓసిపి 1లోని సిహెచ్‌పిలో 63.53లక్షల వ్యయంతో నిర్మిస్తున్న విండ్ బ్యారియర్‌కు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఓసిపి 1 రెమిడేషన్ ప్లాన్‌లో భాగంగా విండ్ బ్యారియర్ నిర్మించడం జరుగుతుందని, సిహెచ్‌పి నుంచి బొగుష్గ రవాణా చేసే సమయంలో వచ్చే దుమ్ము, దూళిని అరికట్టడానికి ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, అధికారుల సంఘం ప్రతినిధి టి.నాగేశ్వర్ రావు, ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాక్రిష్ణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, అధికారులు కాశీవిశ్వేశ్వర్ రావు, పద్మరాజు, రవీందర్ రెడ్డి, ఉదయ్ హరిజన్, డి.తిరుపతి రావు, మధునయ్య, మామిడి స్వామి, బివి.సత్యనారాయణ, జి.శ్రీహరి తదితరులున్నారు.

# సింగరేణి ఆర్జీ I జిఎంను కలిసిన సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సింగరేణి ఆర్జీ 1 ఏరియాకు సంబంధించి పలు సెక్యూరిటీ విషయాలపై జిఎం చింతల శ్రీనివాస్‌ను సంస్థ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శశిధర్ రాజ్ మంగళవారం జిఎం కార్యాలయంలో కలిసి చర్చించారు. రామగుండం రీజియన్‌కు సంబంధించి బొగ్గు దొంగతనం కాకుండా ఉండేందుకు చేపట్టాల్సిన ప్రణాళికలు, సింగరేణి ఆస్తుల సంరక్షణకు సంబంధించి చర్చించారు. తదనంతరం జిఎం కార్యాలయంలో ఉన్న విటిఎస్ విభాగంను పరిశీలించారు. గతంలో దొంగిలించబడిన సింగరేణి ఆస్తులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచినందుకు గాను సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్‌ను అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ఐటి మెనేజర్ రాజేష్, సీనియర్ లా ఆఫీసర్ ఆఫ్రిన్ సుల్తానా, విటిఎస్ ఇన్‌ఛార్జి రాజేశ్వర్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ రాంరెడ్డి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ ఉమేష్, చంద శ్రీనివాస్ తదితరులున్నారు.



# వేములవాడ వార్త

## బద్దిపోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

**వేములవాడ ప్రభాతవార్త:**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి అనుబంద ఆలయామైన శ్రీ బద్దిపోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పొటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకుని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకుని బోనం నెత్తిన పెట్టుకుని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకుని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్దిపోచమ్మకు భక్తులు ఒడిబియ్యం, కల్లుశాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగాణలు కిటకిటలాడాయి.

## సెస్ ఆద్వర్యంలో విద్యుత్ సమస్యల కోసం పరిష్కార వేదిక

**వేములవాడ ప్రభాతవార్త:**

వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి వేములవాడ పట్టణం, రూరల్, చందుర్తి, కోనరావుపేట, బోయినిపల్లి మండలాలలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం నేడు బోయినిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో పరిష్కార వేదిక ఏర్పాటు చేసినట్లు సెస్ మేనేజింగ్ డైరెక్టర్ రామకృష్ణ తెలిపారు. ఈవేదికలో వినియోగదారుల సమస్యలను పరిష్కారించుకునేందుకు మంచి అవకాశంగా బావించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ఎఫ్ నిజామాబాద్ చైర్మెన్ ఈశ్వరయ్య హజరవుతారని తెలిపారు.

## అనుమతి లేకుండా చిరువ్యాపారుల నుండి డిపాజిట్ల సేకరణ

**-డబ్బులు వాపస్ ఇవ్వాలని ఆందోళన**

**వేములవాడ ప్రభాతవార్త:**



చిరువ్యాపారుల నుండి లక్షలాది రూపాయలు దండుకుని బోర్డు తిప్పే ప్రయత్నంచేయగా ఆ సోసైటి చైర్మెన్‌ను సిఇఒ తమ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. వేములవాడ పట్టణంలోని మల్లారం రోడ్డు లో ఉజ్వల క్రెడిట్ కో ఆపరేటివ్ సోసైటి పేరుతో ఏర్పాటు చేసి దాదాపు 15 లక్షల రూపాయలకు పైగా వసూలు చేసి కాల పరిమితి ముగిసిన డబ్బులు చెల్లించకపోవడంతో డిపాజిట్ దారులు సోమవారం వేములవాడకు వచ్చిన చైర్మెన్‌ను సిఇఒను నిలదీసి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. తాము సేకరించిన డబ్బులువారం రోజుల్లో చెల్లిస్తామని చెప్పిన కూడా అందుకు వినని డిపాజిట్ దారులు ఒకరు సోసైటిలోని కంప్యూటర్‌ను తీసుకెళ్లారు. సంఘటన సమాచారం అందుకున్న పోలీసులు సోసైటి కార్యాలయానికి వెళ్లి విచారిస్తున్నారు. అనుమతి లేకుండా డిపాజిట్లు సేకరిస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వాట్సప్ వాయిస్ మెసేజ్‌లపైన సమగ్ర విచారణ జరిపించాలి

**మంథని - ప్రభాతవార్త**

మంథని ప్రాంతంలో జరిగిన రాజకీయ హత్యలు అదేవిధంగా మరికొన్ని సంఘటనలకు వ్యూహరచన చేసిన వాటికి సంబంధించిన వాట్సప్, అడియో మెసేజ్, స్క్రీన్‌షాట్ మెసేజ్‌లపైన పూర్తిస్తాయిలో విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మంథని బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన సెల్‌కు వాట్సప్ ద్వార అంతర్జాతీయ సెల్‌నంబర్ ద్వార ఈనెల 19న మూడు వాయిస్ మెసేజ్‌లతో పాటు 5స్క్రీన్‌షాట్ మెసేజ్‌లు వచ్చాయని ఆయన తెలిపారు. ఆ మెసేజ్‌లో బిజెపి నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు ఇనుముల సతీష్‌ను హతమార్చటానికి పురమాయించినట్లు ఉందన్నారు. అదేవిధంగా గతంలో జరిగిన న్యాయవాద దంపతులు వామన్‌రావు నాగమణి హత్యలకు తనకు వచ్చిన స్క్రీన్‌షాట్ మెసేజ్‌లో వచ్చిన నంబర్లవారి ప్రమేయంతో జరిగినట్లు ఉందని అదేవిధంగా వాయిస్ మెసేజ్‌లోని సారాంశం ఈహత్యలకు హత్య రచనలకు పెద్దమొత్తంలో డబ్బులు మారినట్లు తెలుస్తుందని ఆయన పేర్కొన్నారు. తనకు స్క్రీన్‌షాట్లపైన వచ్చిన నంబర్ మంథని ప్రాంతానికి చెందిన ఒక ప్రజాప్రతినిధి వాడుతున్నాడని ఆయన అన్నారు. అదేవిదంగా అంతర్జాతీయ నంబర్‌పైన వచ్చిన వాయిస్‌మెసెజ్ ఎవరిదో తనకు తెలియటం లేదన్నారు. ఈ విషయంపైన న్యాయవాదులతో సంప్రదించిన పిదప తమ నాయకుడు శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు గోదావరిఖి ఏపిసికి ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు. ఫిర్యాదు తో పాటు తన దగ్గర ఉన్న అధారాలన్నింటిని ఏపిసి అందించటం జరిగిందన్నారు. తాను ఇచ్చిన ఫిర్యాదుపైన సమగ్రంగా విచారణ జరిపి బాధ్యులపైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సెగ్గెం రాజేశ్, ఒడ్నాల శ్రీనివాస్, రావికంటి సతీష్, అయేషా ఫాతిమా ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యేకు టికెట్ పై కొండగట్టుకు పాదయాత్ర నిర్వహించిన అభిమాని

**మల్యాల, ప్రభాత వార్త:**

చొప్పదండి శాసన సభ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి ప్రకటించిన జాబితాలో చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్ కు రెండవసారి అభ్యర్థిత్వం ఖరారు కావడం పట్ల మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన ఆయన అభిమాని కోరుట్ల రవి తో పాటు ఆయన సతీమణి పంచాయతీ వార్డు సభ్యురాలు గీతాంజలి లు మంగళవారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న ఆలయానికి పాదయాత్ర నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. గతంలో తెలంగాణ రాష్ట్రం సాధనకై రవి కాళ్ళకు చెప్పులు లేకుండా రాష్ట్రం సాధించేంత వరకు ఉద్యమంలో పాల్గొనగా గతంలో ఎమ్మెల్యే రవి శంకర్ ఎన్నికల సమయంలో కూడా ఆయన గెలుపు కోసం నూకపల్లి రామన్నపేటలో ఓటర్లకు శిరస్సు వంచి కాళ్ళు మొక్కి ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ అభ్యర్థి రవి శంకర్ ను గెలిపించాలని అభ్యర్థించాడు. ఈసారి కూడా ఎమ్మెల్యే రవి శంకర్ కి టికెట్ రావాలని సిఎం కేసీఆర్ మూడవసారి సిఎంగా అధికారంలోకి రావాలని కొండగట్టు అంజన్న కు మొక్కుకున్నాడు. ఈ నేపథ్యంలో రవి దంపతులిద్దరూ రామన్నపేట నుండి కొండగట్టు వరకు పాదయాత్ర నిర్వహించి అంజన్న సన్నిధిలో కొండగట్టు వరకు పాదయాత్ర నిర్వహించి అంజన్న సన్నిధిలో శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు.



# తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీగా రాచపల్లి సాగర్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘంలో రాచపల్లి సాగర్ గత కొంత కాలంగా పనిచేస్తూ జమ్మికుంట మండల కన్వీనర్ గా పనిచేసి జమ్మికుంట మండల అధ్యక్షునిగా చురుకైన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకుని వివిధ హోదాలో పనిచేశారు. మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన సాగర్ మొదటి నుండి కూడా అంబేద్కర్ ఆలోచన విధానంలో పనిచేయుటకు ఆసక్తిని చూపిస్తూ అంచెలు అంచెలుగా ఎదిగిన సాగర్ పనితీరును గుర్తించి తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గజ్జల కాంతం హైదరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీగా నియమించి నియామక ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నాపై నమ్మకం ఉంచి నాకు అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించి అంబేద్కర్ ఆలోచన విధానాన్ని విస్తరింప చేసి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తానని అన్నారు. నా యొక్క నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్, జిల్లా అధ్యక్షులు సముద్రాల అజయ్, జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి వేణు, జిల్లా అధికార ప్రతినిధి కొండ్ర సంపత్, జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్, నాయకులు మొలుగూరి రాజేందర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




# భాజపా బలోపేతానికి కలిసికట్టుగా పనిచేయాలి

**మల్యాల, ప్రభాత వార్త:**

రాబోయే ఎన్నికల్లో బూత్ స్థాయి నుండి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి పాటుపడి పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని కర్ణాటక ఎమ్మెల్యే బసవరాజు ముత్తు కోరారు. మంగళవారం పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో స్వామివారిని దర్శించుకున్న అనంతరం మల్యాల మండల కేంద్రంలో జరిగిన బిజెపి నాయకులు విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం చేపట్టిన అభివృద్ధి తో పాటు సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గడప గడపకు చేరాలని, ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కరోనా సమయంలో ఏఎన్ఎంలు చేసిన కృషి ఎనలేనిదని ఈ సందర్భంగా ఆయన వైద్య సిబ్బందిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, జిల్లా బిజెపి అధ్యక్షులు సత్యనారాయణ రావు, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు, నాయకులు పెరిక శ్రావణ్, మేకల ప్రభాకర్, మండల బిజెపి అధ్యక్షులు నేరేళ్ళ శ్రావణ్, కార్యదర్శి గాజుల మల్లేశం, బూరుగుపల్లి అనిల్, ఎంపిటిసి సంఘని రవి, ముదుగంటి అనిత రాజిరెడ్డి, జనగం రాములు, నిఖిల్, సందీప్, గవాస్కర్, శ్రీనివాస్, లత, పిల్లి రాజశేఖర్, సందీప్, కొక్కెర శ్రీనివాస్ పాల్గొన్నారు.



# మంథని వార్త



## బిజెపిలో చేరిన విశ్వబ్రాహ్మణ నాయకులు

**మంథని - ప్రభాతవార్త**



మంథని పట్టణంలోని విశ్వబ్రాహ్మణ వీధికి చెందిన పలువురు నాయకులు మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. విశ్వబ్రాహ్మణ వీధికి చెందిన నూతి చంద్రమౌళి, అంద బాపు, మల్లయ్య, సుద్దాల రవి, జంభోజు శ్రీనివాస్‌లకు అస్సాం ఎమ్మెల్యే సుశాంత్ పార్టీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశాన్ని అన్నిరంగాల్లో మందుకు నడిపిస్తున్న ప్రదాని నరే ంద్ర మోదీ సుపరిపాలన చూసి బిజెపి పార్టీలో చేరుతున్న ట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## చలిమెడ లక్ష్మి నరసింహ రావుకు వేములవాడ నియోజకవర్గ నాయకుల అభినందన

**రుద్రంగి, ప్రభాత వార్త:**



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గం నుండి చలిమెడ లక్ష్మి నరసింహ రావుకు సిఎం కేసీఆర్ ఎమ్మెల్యే టికెట్ కేటాయించగా మంగళవారం కరీంనగర్ లో వేములవాడ నియోజకవర్గం రుద్రంగి మండల బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. వేములవాడ నియోజకవర్గ సమస్యల గురించి రాబోయే ఎన్నికల్లో అందర్ని కలుపుకుని పోయి రుద్రంగిలో ఉన్న సమస్యల గురించి చర్చించి, వాటిని పరిష్కారించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘువ రెడ్డి, జడ్‌పటిసి గట్ల మీనయ్య, లక్ష్మి నరసింహ స్వామి ఆలయ చైర్మన్ కొమురె శంకర్, నాయకులు బండారి నర్సయ్య, అంబటి రాములు, గెంటే ప్రశాంత్, దయ్యాల పెద్దులు, కొండయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేటలో గృహలక్ష్మి దరఖాస్తులను క్షేత్రస్థాయి సర్వే చేసిన అధికారులు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి జమ్మికుంట మండలంలోని శాయంపేట గ్రామంలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియను అధికారులు మంగళవారం గ్రామంలో షురూ చేశారు. అధికారులు దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుల ఇంటికి గృహలక్ష్మి పథకానికి వారు అర్హత కలిగి ఉన్నారా లేదా అనే వివరాలను వారి స్థితిగతులను క్షుణ్ణంగా సర్వే చేసి పరిశీలిస్తున్నారు. సర్వేకు వచ్చిన అధికారులకు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరించారు. క్షుణ్ణంగా లబ్ధిదారుల స్థితిగతుల క్షేత్రస్థాయిలో సర్వే చేసి అర్హులైన లబ్ధిదారుల జాబితాను ఎంపిక చేస్తున్నారు. జమ్మికుంట గిర్దావర్ సంతోష్ దరఖాస్తుదారుల ఇండ్ల వద్దకు స్వయంగా వెళ్ళి దరఖాస్తుదారుల స్థితిగతులను క్షేత్రస్థాయిలో సర్వే చేసి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సర్వేలో జమ్మికుంట గిర్దావర్ సంతోష్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ రాజేందర్, కార్యదర్శి కిషన్, కారోబార్ స్వామి, జీపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు అగ్రనేతలు మల్లా రాజిరెడ్డి, రామచంద్రారెడ్డిలు క్షేమం

## - మావోయిస్టు అధికార ప్రతినిధి మంగ్లీ

మంథని - ప్రభాతవార్త

మావోయిస్టు అగ్రనాయకులు కామ్రేడ్ మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ కట్టా రామచంద్రారెడ్డి వీరిరువురు మరణించినట్లు ఈనెల 19న వచ్చిన వార్తల్లో ఏమాత్రం నిజం లేదని వీరిద్దరు క్షేమంగా ఉన్నారని మావోయిస్టు పార్టీ ఉత్తర సబ్ జోనల్ బ్యూరో, దండకారణ్యం అధికార ప్రతినిధి మంగ్లీ మంగళవారంపత్రికలకు విడుదల చేసి ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగు, హిందీ, టీవీ ఛానళ్లలో వచ్చిన వార్త కథనాలను మావోయిస్టు పార్టీ ఖండిస్తుందని పేర్కొన్నారు. మా నాయకులు క్షేమంగా ఉన్నారని వాళ్ల సమాచార కోసం ఎదురుచూస్తున్న యావత్తు విప్లవ ప్రజానీకానికి, సంస్థలకు వాళ్లిద్దరి కుటుంబసభ్యులకు, బంధుమిత్రులకు తెలియజేయటం జరుగుతుందన్నారు. ప్రజలను అయోమయంలో ముంచెత్తటానికి విప్లవ విజయం పట్ల అవిశ్వాసం కల్పించటానికి కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో పోలీసు ఇంటలిజెన్స్ ఉన్నతాధికారుల కను సన్నలలో




మానాయకుల ఆనారోగ్య పట్ల తరచూ మీడియాలో అబద్ధప్రచారం చేస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. ఇది మావోయిస్టు పార్టీకి వ్యతిరేకంగా పాలకవర్గాలు చేపట్టిన మానసిక యుద్ధంలలో బాగమన్నారు. పాలకవర్గాలు చేసే ఈ దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని కోరారు.

# మణిపూర్ ఘటన పోస్టర్ ఆవిష్కరణ

చందుర్తి, ప్రభాతవార్త.

మణిపూర్ కుకీ మహిళలపై అకృత్యాల వ్యతిరేక పోస్టర్‌ను చందుర్తి మండల కేంద్రంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు గుండా థామస్ మంగళవారం ఆవిష్కరించారు. చందుర్తి మండల నాయకులు లింగంపల్లి వెంకటి ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. మణిపూర్ మహిళలపై ఆకృత్యాలకు వ్యతిరేకంగా ఈ నెల 25వ తేదీన సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రజా ప్రదర్శన సభ ఉదయం 10గంటల 30 నిమిషాలకు ప్రభుత్వ కళాశాల గ్రౌండ్ నుంచి గాజుల మల్లయ్య పంక్షన్ హాల్ వరకు ఊరేగింపు అనంతరం నిరసన సభ ఉంటుందని అన్నారు. ఈ సభ విజయవంతానికి ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీలు, దళిత సంఘాల నాయకులు అధిక సంఖ్యలో తరలి వచ్చి



విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా టిజెఎస్ చైర్మన్ బొజ్జ కనకయ్య, సంస్కృతిక సమైక్య జిల్లా అధ్యక్షులు బొద్దు రాములు, నాయకులు ప్రకాష్, మ్యాకల బాబు, లింగాల శంకర్, పొత్తూరు లక్ష్మణ్, బత్తుల స్వామి తదితరులున్నారు.

# రామగుండంలో బిఆర్ఎస్ జెండాను ఎగురవేస్తాం

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండంలో బిఆర్ఎస్ జెండాను ఎగురవేస్తామని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బిఆర్ఎస్ రామగుండం అభ్యర్థిగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను ప్రకటించిన సందర్భంగా గోదావరిఖనికి వచ్చిన ఆయనకు మంగళవారం ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా పులమాలలు వేస్తూ, శాలువాలు కప్పుతూ, బాణ సంచా కాలుస్తూ, స్వీట్లు తినిపిస్తూ బిఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ తాను రామగుండం ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించిన బిఆర్ఎస్ అధిష్ఠానం ఈసారి బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిందని అన్నారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, కొప్పుల ఈశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా గెలిసినప్పటి నుంచి ప్రజా సేవకే అంకితం అయ్యి నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటూ పారదర్శకంగా పని చేస్తున్నానని అన్నారు. గతంలో ఉన్న వారు ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని, తాను ఎమ్మెల్యేగా గెలిచాకే ఈ



ప్రాంతం సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, కొప్పుల ఈశ్వర్ సహకారంతో ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. తనపై పార్టీ అధిష్ఠానం ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఈ సారి రామగుండంలో బిఆర్ఎస్ జెండా ఎగురవేసి, తన గెలుపును సిఎం కెసిఆర్‌కు కానుకగా అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండవ ఏఎన్ఎంల దీక్షకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

భువనగిరి ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గత 18 రోజులుగా దీక్ష చేస్తున్న రెండవ ఏఎన్ఎంలకు మంగళవారం భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ సంఘీభావం తెలిపారు. ముందుగా ఏఎన్ఎంల జిల్లా అసోసియేషన్ బాధ్యులు ఇరువురు నాయకులకు వినతిపత్రాలు సమర్పించి, వారి సమస్యలను అడిగి తెలియజేసిన అనంతరం పంజాల రామాంజనేయులు గౌడ్, పోత్నక్ ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు అనేవారే ఉండరని, ఇంటికో ఉద్యోగం ఇస్తానని గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నవారికి జీతాలు ఇవ్వక రెగ్యులర్ చేయక వేధిస్తూ, వారి జీవితాలతో ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఆయంలో కచ్చితంగా రెండవ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేస్తామని, కాంగ్రెస్ పార్టీ పక్షాన రెండవ ఏఎన్ఎం పోరాటానికి పూర్తి మద్దతు ఇచ్చి, మీ పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఈరపాక నరసింహ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, బండారు ఆగమయ్య గౌడ్, యువజన నాయకులు ముచ్చాల మనోజ్, జువ్వగాని శ్రీధర్, సాల్వేర్ ఉపేందర్, ఎండి.శానూర్ తదితరులు పాల్గొన్నారు.

# బి.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగుల పంపిణీ

ఆలేరు, ఆగస్టు 22, ప్రభాతవార్త:



బివిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు సిరికొండ, నామవరం, రావిపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 250 ఉచిత బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.వి.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, గోవింద్‌రెడ్డి, కోదాడ గ్రంథాలయ చైర్మన్ రహీం, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులుయాదవ్, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, సిరికొండ సొసైటీ చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి, ఎంపీటీసీలు మది మధుసుదన్‌రెడ్డి, కాంపాటి వెంకన్న, సంజీవరెడ్డి విద్యావతి వెంకటరెడ్డి, సర్పంచులు అలివేలు నారాయణరెడ్డి తండు యాదమ్మ మల్సూర్, నూకల సావిత్రమ్మ, శ్యామ్ లేటి కోటేష్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# అభ్యుదయ రచయితల సంఘం జాతీయ కార్యదర్శిగా వేల్పుల నారాయణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈ నెల 20 నుంచి 22 వరకు మధ్యప్రదేశ్‌లోని మహాసభల్లో అభ్యుదయ రచయితల సంఘం జాతీయ కార్యదర్శిగా వేల్పుల నారాయణ ఎన్నికయ్యారు. వేల్పుల నారాయణ 1982 నుంచి నిబద్ధతతో అరసంలో క్రియాశీలంగా పని చేస్తున్నారు. పలుమార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అరసానికి, అనంతరం తెలంగాణ అరసానికి ప్రధాన కార్యదర్శిగా పని చేసి, అరసం నిర్మాణానికి ఎంతో కృషి చేశారు. ఇప్పటి వరకు అరసం



జాతీయ కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతున్నారు. వేల్పుల మంచి కవి, రచయిత, విమర్శకులు, పలు ప్రక్రియల్లో అనేక పుస్తకాలు ప్రచురించారు. పలు పురస్కారాలు పొందారు. వీరి ఎన్నిక పట్ల పలువురు రచయితలు అభినందనలు తెలిపారు.

# సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం బిఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను ప్రకటించడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ సిఎం కెసిఆర్ చిత్ర పటానికి బిఆర్ఎస్ లక్ష్మీనగర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నాలుగు సింహాల చిహ్నం వద్ద మంగళవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో లక్ష్మీనగర్ పట్టణ అధ్యక్షులు నూతి తిరుపతి, రామగుండం నియోజక వర్గ అధికార ప్రతినిధి కాంపల్లి సతీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కక్కెర్ల సతీష్ బాబు గౌడ్, గఫర్, గౌస్, చేపూరి శ్రీనివాస్, మణికంఠ, మందమర్రి రవి, బండారి సంతోష్, కాగిత శ్రీనివాస్, జాహిద్ బేగ్, సురేష్, శ్యాం, సంజీవ్ కుమార్, నీలం బిక్షపతి తదితరులున్నారు.

# దొంగతనాలు చేస్తున్న వ్యక్తిని పట్టుకున్న పోలీసులు

## - 12 తులాల బంగారం, రూ.85 వేల నగదు స్వాధీనం

మేళ్ళచెరువు ఆగస్ట్ 22 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో వరుస దొంగతనాలు చేస్తున్న వ్యక్తి ఎర్రకుంటతండా గ్రామానికి చెందిన వాంకుడోతు నాగరాజును మేళ్లచెరువు పోలీసులు పట్టుకొని అతనివద్ద ను ంచి 12 తులాల బంగారం, రూ.85వేల నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ సురేష్‌యాదవ్ తెలిపారు. గతంలో కూడా ఇతనిపై చాలా కేసులున్నాయని, ఇండ్లలో అనేక దొంగతనాలకు పాల్పడుతున్న నాగరాజును చాకచక్యంగా నేడు పట్టుకొని కోదాడ డిఎస్‌పి ప్రకాశ్‌యాదవ్‌కు అప్పగించామని ఎస్ఐ తెలిపారు. వరుస దొంగతనాలకు పాల్పడే దొంగను పట్టుకున్న మేళ్లచెరువు ఎస్ఐను, పోలీసులు నరహరి, రాంబాబు, నాగేశ్వరరావు, రామారావు, నరేష్‌నాయక్‌ను డిఎస్‌పి ప్రకాశ్‌యాదవ్, సిఐ రామకృష్ణారెడ్డి అభినందించారు. నాగరాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసు అధికారులు తెలిపారు.

# కరీంనగర్ టౌన్‌లో పదివేల మొక్కలు నాటాలి

- పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో అటవీ పునఃసృష్టి జరిగింది
- ఆర్చరీ విద్యార్థి హంసికను అంతర్జాతీయ క్రీడాకారిణిగా ఎదగాలని అభినందన
- ముఖ్యమంత్రి కార్యాలయ ఓఎస్డి ప్రియాంక వర్గీస్

**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలో 10వేల మొక్కలను నాటేలా ప్రణాళికను రూపొందించి వెంటనే అమలు చేయాలని సీఎం కార్యాలయ ఓఎస్డి ప్రియాంక వర్గీస్ తెలిపారు. మంగళవారం కరీంనగర్ జిల్లాలో పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లోని యాదాద్రి మెడల్ ప్లాంటేషన్, తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్‌లోని సంపద వనాన్ని జిల్లా కలెక్టర్, సిపి, అటవీ ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మొదటగా జిల్లా కేంద్రంలోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన యాదాద్రి మెడల్, మియావాకి ప్లాన్ టేషన్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కరీంనగర్ పట్టణంలో 10వేల మొక్కలు నాటడానికి ప్రణాళికను రూపొందించి వెంటనే అమలు చేయాలని సూచించారు. పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు ముందు నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతంలో యాదాద్రి మోడల్, మియవాకి ప్లాంటేషన్‌లతో అటవీ ప్రాంతంగా పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో పునఃసృష్టి జరిగిందని, అటవీ ప్రాంతాన్ని తలపించేలా పెరిగిన మొక్కలను చూసి ఆనందాన్ని వ్యక్తం చేయడంతో పాటు అక్కడ ఫోటోలను దిగి, తన ఫోన్‌లో ఆ ప్రాంతా ఫోటోలు తీసుకున్నారు. మియావాకి ప్రాంతంలో పిచ్చి మొక్కలను తొలగించాలని, ఈ ప్రాంతంలో ఎక్కడ కూడా గ్యాస్ లేకుండా అవసరమైన మొక్కలను తెప్పించి నాటి అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అటవీ ప్రాంతాలు తరిగి పోవడం వలన కలిగే నష్టాలను గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి వివరిస్తుంటారన్నారు. అటవీ ప్రాంతాలను అభివృద్ధి పరచడంతో పాటు, మొక్కలతో పచ్చని ప్రాంతంగా



తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దేలా నిరంతర కృషిచేస్తూ, అందరికీ మార్గనిర్దేశనం చేస్తుంటారని తెలిపారు. అనంతరం పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో ఆర్చరీ శిక్షణను తీసుకుంటున్న బాసర ట్రిపుల్ ఐటి విద్యార్థి హంసికను అభినందించడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని తెలిపారు. అనంతరం తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్‌లోని సంపదవనాన్ని సందర్శించారు. సంపద వనాల్లో నాటిన ప్రతి మొక్క సంరక్షించబడాలని, జిల్లాలోని దశాబ్ది సంపద వనాల వివరాలు అధికారుల ద్వారా అడిగి తెలుసుకోవడంతో పాటు జిల్లా వ్యాప్తంగా 18 చోట్ల 32 ఎకరాలలోని దాదాపు 20 వేల మొక్కలకు పురుగుల పట్టి పాడవకుండ ఆరోగ్యకరంగా ఎదిగేలా జిల్లాలోని ప్రతి సంపదవనానికి ఉద్యాన, అటవీ



శాఖల అధికారులను ఇంచార్జిలుగా నియమించాలని తెలిపారు. సర్పంచ్ జక్కని శ్రీవాణితో మాట్లాడుతూ.. గ్రామానికి సపందను సృష్టించే సంపద వనాలను మీరే సంరక్షించుకోవాలని, మొక్కలను పురుగులు పట్టి పాడవకుండా మందులను చల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా అటవీ అధికారి సిహెచ్.బాలామణి, డిఆర్డిఓ శ్రీలత, సర్పంచ్ కనకయ్య, ఫారెస్ట్ రెంజ్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నిరు.

# ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రతీ ఒక్కరూ గుర్తించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - వీర్లపల్లిలోని వృద్ధాశ్రమంలో పర్యటించిన కలెక్టర్

**గోదావరిఖని/యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రతీ ఒక్కరూ గుర్తించి ఎన్నికల్లో తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగుండం మున్సిపల్‌కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ వీర్లపల్లిలో ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో పర్యటించారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులతో జిలా లకలెక్టర్ చర్చించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసరా పెన్షన్ పథకం కింద లబ్ధిదారుల వివరాలు ఆరా తీశారు. అర్హత సాధించి, ఇంకా పెన్షన్ మంజూరు కానీ వివరాలు సేకరించి త్వరలో పెన్షన్ అందే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. వృద్ధాశ్రమంలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈవిఎం, వివి ప్యాట్ ద్వారా ఓటు వేసే విధానాన్ని కలెక్టర్ వివరించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే నాయకులను ఎన్నుకుంటారని, ఎన్నికల సమయంలో ప్రతీ ఒక్కరూ నిర్భయంగా ఎవరి ఒత్తిడికి గురవ్వకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం 14వ డివిజన్‌ప్రాంతంలోని



ఇళ్లకు వెళ్లిన కలెక్టర్ ఓటరు కార్డు వివరాలు, ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకున్నారా లేదా అని డిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితాలో పేరు ల్ల లేని వారికి వెంటనే ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకునే జాబితాలో నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికాఇర రౌఫ్ ఖాన్, రామగుండం తహశీల్దార్ కుమారస్వామి, వృద్ధాశ్రమం నిర్వహకులు పిటి.స్వామి, వృద్ధులు, ప్రజలు పాల్గొన్నారు.

# గుడిచెరువు అభివృద్ధి సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలి

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**వేములవాడ ప్రభాతవార్త:** వేములవాడ గుడిచెరువుఅభివృద్ది సందరీకరణ పనుల్లో వేగం పెంచి, అక్టోబర్ మొదటి వారంలోగా పనులు పూర్తయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన వేములవాడ పట్టణంలోని గుడిచెరువు అభివృద్ది పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 12 కోట్ల రూపాయలతో పట్టణ ప్రజల సౌకర్యార్థం గుడి చెరువు అభివృద్ది సుందరీకరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. సాద్యమైనంత ఎక్కువమంది లెబర్స్‌తో రెండు షిఫ్టుల్లో పనులు చెపట్టి, అక్టోబర్ మొదటి వారంలోగా బతుకమ్మ పండుగకు ముందే అందుబాటులోకి తీసుకురావాలని సంబందిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పనుల పురోగతిపై ప్రతి శనివారం సమీక్ష నిర్వహిస్తానని, ఎప్పటికప్పుడు పరిస్థితిని తనకు తెలియజేయాలని అన్నారు. గుడిచెరువు మధ్యలో వాటర్ ఫౌంటేన్ పెట్టవచ్చా అనే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, పనుల్లో జాప్యం జరగకుండా గడువుకు ముందే



పనులు పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించుకుని ఆ దిశగా పనులు పూర్తి చేయాలని అన్నారు.ఈ సందర్శనలో విటిడిప కార్యదర్శి సమ్మయ్య, ఎస్టేట్ అధికారి సత్యనారాయణ, తహసీల్దార్ మహేష్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, పర్యాటక శాఖ ఏఇ అనూష, కాంట్రాక్టర్ సతీష్, తదితరులు ఉన్నారు.

# ప్రజల మనసు చూరగొనేలా ప్రజాప్రతినిధులు పనులు చేయాలి

- మరోసారి కెసీఆర్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్






**కరీంనగర్ ప్రభాతవార్త:** ప్రజల మనసు చూరగొనేలా ప్రజాప్రతినిధులు పని చేసి, ప్రజల చేత మన్ననలు పొందాలని రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ రూరల్ మండల సర్వ సభ్య సమావేశానికి మంత్రి గంగుల కమలాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సమైక్య పాలనలో పల్లెలకు రహదారులు కనీస సౌకర్యాలు లేక నానా అవస్థలు పడే వారని, కానీ నేడు స్వయంపాలనలో కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన పనులతో పల్లెల రుపు రేఖలు మారిపోయయాని అన్నారు. కరీంనగర్ రూరల్ మండలంలో పెండింగ్ పనులన్నింటి కోసం రూ.16కోట్లు నిధులు మంజూరు చేశామని, ఈ పనులకు టెండర్లు కూడా పూర్తయ్యాని, త్వరలోనే పనులు కూడా ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, తెలంగాణ అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమని, ప్రజలు పూర్తిస్థాయి విశ్వాసంతో ఉన్నారని, కేసీఆర్ తోనే తమ పిల్లల భవిష్యత్తు భద్రంగా ఉంటుందని, ప్రజలు నిర్ణయించుకున్నారని అన్నారు. పల్లెల్లో నేడు ప్రతి ఇంటికి తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరుతున్నాయని, కేసీఆర్‌ను మరోసారి దీవించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లు మళ్లీ అధికారంలోకి వస్తే చీకటి రోజులు మళ్లీ వస్తాయని ప్రజలు తెలుసని, అందుకే వారిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ప్రజాప్రతినిధులు జవాబుదారీగా పనిచేయాలని, సమస్యలు అనేవి లేకుండా ఉండవని, వాటిని అధిగమించుకుంటూ ముందుకు పోవాలని సూచించారు. పనిచేసే ప్రభుత్వానికే ప్రజలు పట్టం కడతారని, ఈరోజు కాకుండా రేపైనా కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని నమ్మకంతో ప్రజలు ఉన్నారని, అభివృద్ధిని కొనసాగించాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గోపి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఓ మహేశ్వర్, జడ్పీ సీఈఓ వీర బుచ్చయ్య, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, జెడ్పీటీసీ పురమల లలిత, పాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యామ్ సుందర్‌రెడ్డి, ఎంపీడీఓ జగన్ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శన

**చొప్పదండి ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జగన్‌మోహన్‌రెడ్డి, చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా డిఐఈఒ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులకు ఎంసెట్‌లో ఎంత ర్యాంకు వచ్చిన కూడా ఉచితంగా ప్రభుత్వము ఇంజనీరింగ్ విద్య అందిస్తుందని తెలిపారు. ఇలాంటి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గత సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మెమోంటోతో సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది డిఐఒను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఏ. శరత్‌బాబు, ఉపన్యాసకులు ఏ. లక్ష్మణ్‌కుమార్, ఎల్. కనుకయ్య, ఎ. శ్రీనివాస్, రాజశేఖర్, రాజేశం, ఐలయ్య, మనోహర్‌స్వామి, శ్రీనివాస్, కొండయ్య, భరణి, సబితారాణి, నాగేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

